నవతెలంగాణ
మెదక్
1
ఆదివారం 04 ఆగస్టు 2024 www.navatelangana.com

లాడ్జిలలో అకస్మిక తనిఖీలు



అకస్మాత్తుగా రైడ్ చేసిన సీఐ బి.సైదా

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్ : పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణంలో ఉన్న లాడ్జిలను శనివారం గజ్వేల్ ఇన్స్పెక్టర్ బి.సైదా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం లాగ్ బుక్‌ను పరిశీలించారు. ఎవరెవరు వచ్చారు, ఎప్పుడు వచ్చారు, ఎక్కడికి వచ్చారు, ఎక్కడి నుంచి వచ్చారనే విషయాలను రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ లాడ్జిలలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలను ప్రతిరోజు పరిశీలించాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాగ్ బుక్‌లో రాసిన వివరాలను ప్రతిరోజు పోలీస్ స్టేషన్‌కు పంపించాలని తెలిపారు. లాడ్జికి వచ్చే ప్రతి ఒక్కరి దగ్గర ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తీసుకోవాలని సూచించారు. లాడ్జిలలో చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని లాడ్జి నిర్వాహకులను హెచ్చరించారు. పేకాట, జూదం, వ్యభిచారం తదితర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత లాడ్జిల నిర్వాహకులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి రెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

23వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష




నవతెలంగాణ-నర్సాపూర్

కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణం చేపట్టొద్దని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొండపోచమ్మ భూ నిర్వాసితులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్ష శనివారం నాటికి 23వ రోజుకు చేరింది. రిలే నిరాహార దీక్షలో లింగాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఉప్పలపు శ్రీనివాస్, ఉప్పలపు పెంటయ్య, రామకృష్ణ, పెంటయ్య, శ్రీశైలం యాదవ్ తదితరులు కూర్చున్నారు.

వయానాడ్ వరద బాధితులకు అండగా నిలుద్దాం


దుబ్బాకలో సీపీఐ(ఎం) విరాళాల సేకరణ : సింగిరెడ్డి నవీన



నవ తెలంగాణ- దుబ్బాక

భారీ వర్షాలచే కేరళ లోని వయనాడు ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడిన దుర్ఘటనలో వందలాది మంది మృత్యువాత పడ్డారని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలుద్దామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగిరెడ్డి నవీన కోరారు. మానవతా దృక్పథంతో తోచినంతగా విరాళాల రూపంలో అందించి బాధితులకు సంఘీభావాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వరద బాధితులకు అండగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో ఇచ్చిన పిలుపు మేరకు సీపీఐ(ఎం) దుబ్బాక మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రజల వద్ద నుంచి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో కొండ చరియలు విరిగిపడి కొన్ని ఊర్లకు ఊర్లే కొట్టుకుపోయాయన్నారు. ఈ దుర్ఘటనలో వందలాదిమంది మృత్యువాత పడగా, మరి కొంతమంది జాడ లేదని, వేల సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలను అందించినప్పటికీ, ప్రజలు తమ వంతుగా విరాళాల రూపంలో సహాయాన్ని అందించి, వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) దుబ్బాక మండల కమిటీ సభ్యులు కొంపెల్లి భాస్కర్, మెరుగు రాజు, మల్లేశం పలువురున్నారు.

విద్యారంగా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి




నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రల మహేష్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం మీటింగ్ నిర్వహించి, మెంబర్షిప్ ఇచ్చారు. అలాగే కన్వీనింగ్ కమిటీ కూడా వేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందిదన్నారు. ఆరేండ్లుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్‌కు సం బంధించిన రూ.7,792 కోట్లను వెంటనే విడుదల చేయా లని డిమాండ్ చేశారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచాలన్నారు. సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మేస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్‌తో సంబంధం లేకుండా విద్యా ర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. సెల్ఫ్‌ఫైనాన్స్ చదు వుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ నూతన కమిటీ కన్వీనర్ గణేష్, కో కన్వీనర్ అక్షయ్, నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

56 డాక్యుమెంట్లు, లక్ష రూపాయలు స్వాధీనం

నవతెలంగాణ-కంది



సంగారెడ్డి జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి ఏసీబీ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో కార్యాలయ సిబ్బంది కిటికీలో నుంచి లక్ష రూపాయలను పడేయటంతో గమనించిన అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయ ఆవరణలో పార్కింగ్ చేసి ఉన్న సిబ్బంది, ఇతర ఏజెంట్ల వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. యాభై ఆరు డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు. శుక్రవారం పదమూడు రిజిస్ట్రేషన్లు అయ్యాయి.

ఇన్‌స్టాగ్రామ్‌తో సైబర్ మోసం

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్‌లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ వ్యక్తి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయాడు. ఇన్‌స్టాగ్రామ్ యందు ట్రేడింగ్ కోసం సెర్చ్ చేస్తుండగా ఒక లింకుపై క్లిక్ చేయగా ఐఐఎఫ్ఎల్ సెక్యూరిహర్ అనే ఒక వాట్సాప్ గ్రూప్ నందు తనను ఆడ్ చేశారని ఓ బాధితుడు వాపోయాడు. అందులో వాళ్లు పంపిన ఒక లింకు మీద క్లిక్ చేసి, నేను ఐఐఎఫ్ఎల్ ప్రో అను యాప్‌ను డౌన్లోడ్ చేశానన్నారు. దీని ద్వారా ట్రేడింగ్ రిలేటెడ్ విషయాలు చూస్తుండగా తాను జూన్ 20వ తేదిన తన హెచ్డిఎఫ్సి బ్యాంక్ అకౌంట్ నెంబర్ నుంచి రూ. 15 వేలను మరొక అకౌంట్‌కు పంపానని తెలిపారు. అదే విధంగా తాను జూన్ 24న హెచ్డిఎఫ్సి బ్యాంక్ అకౌంట్ నెంబర్ 506 గల నంబర్‌కు రూ. 50 వేలను, జూన్ 29న వేరొక హెచ్డిఎఫ్సి బ్యాంక్ అకౌంట్ నెంబర్ 50100004478612 నుంచి రూ.6,40,000లు అకౌంట్ నెంబర్ 1884945349 గల దానికి డబ్బులు పంపించానని తెలిపారు. తాను ఈ విధంగా ట్రేడింగ్ చేస్తున్నట్టు యాప్‌లో గైడ్ చేసిన విధంగా తన హెచ్డిఎఫ్సి, ఐడిబిఐ అకౌంట్‌ల నుంచి రూ.5 వేలు, రూ. 1,30,000లు, రూ.1.32 ఎలు, రూ.4 లక్షలను వారు చెప్పిన అకౌంట్లకు పంపించానని తెలిపారు. జూలై 5న తన ఐడిబిఐ అకౌంట్‌కి రూ.5.10 లక్షలు ప్రాఫిట్‌గా క్రెడిట్ చేశారని తెలిపారు. మళ్లీ ఈ రూపాయలను కూడా ట్రేడింగ్‌లోనే పెట్టించుకున్నారని తెలిపారు. కానీ ఐఎఫ్ఎల్‌ప్రో ఆప్ నందు తన అకౌంట్‌లో 95 లక్షలు ఉన్నట్లుగా చూపిస్తున్నది. కానీ ఆ మొత్తాన్ని విత్‌డ్రా చేయడానికి రావడం లేదని తెలిపారు. ఐఐఎఫ్ఎల్ కస్టమర్ కేర్ వాట్సాప్ నెంబర్ గల దానిలో తాను విచారించగా, ఇంకా అదనంగా రూ. 4 లక్షలు పంపాలని చెప్పారని తెలిపారు. దాంతో తనకు అనుమానం వచ్చి ఆప్ అకౌంట్‌లో ఉన్న డబ్బుల నుంచి తీసుకోమని చెప్పగా వాళ్లు అలా కుదరదని నిరాకరించాంని తెలిపారు. దీంతో తాను స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని సైబర్ బాధితుడు సైబర్ ఫిటిషన్ అందజేశారు. ఈ విషయంపై స్పందించిన తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్ఐ శివానంద్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గజ్వేల్ మున్సిపల్ కార్పోటర్ తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 300 మంది విద్యార్థిని విద్యార్థులకు లైబ్రరీ స్టడీ మెటీరియల్ శనివారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతీ సైదా , ఉపాధ్యాయులు కుర్రె యాదవ రెడ్డి, దుడెం శ్రీనివాస్, ట్రస్ట్ చైర్మన్ టీ లక్ష్మణ్ , క్యాషియర్ దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూదన్, స్థానిక నాయకులు వల్లకాటి క్రాంతి కుమార్ , పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థి విద్యార్థినిలు తదితరులున్నారు.

సెప్టెంబర్‌లో.. పంచాయతీ సమరం



- మూడు దశల్లో ఎన్నికలు
- అక్టోబర్ నుంచి కొత్త పాలక వర్గాలు
- జీపీ ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సెప్టెంబర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం సాగనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార యంత్రాంగం సైతం ఎన్నికల ఏర్పాట్లులో పడ్డారు. ఈ సారి కూడా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ నుంచి పంచాయతీల్లో కొత్త పాలక వర్గాలు పగ్గాలు చేపట్టనున్నాయి. ఇప్పటికే ఓటర్ల జాబితాల తయారీ, ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా షురూ అయ్యాయి. వార్డుల విభజనకు సంబంధించి పంచాయతీ శాఖ అధికారులు మార్గదర్శకాలను రూపొందించే పనిలో ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు రూ.2 లక్షల రుణమాఫీ ఇప్పటికే రెండు దశల్లో పూర్తి చేసింది. మూడో దశను కూడా ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తే అన్ని వర్గాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలత వ్యక్తమవుతుందనే భావనలో ఎన్నికలకు వెళ్లాలని చూస్తుంది.

సెప్టెంబర్‌లో ఎన్నికలు

వచ్చే నెలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్ 21, 25, 30 తేదీల్లో మూడు దశల్లో ఎన్నికలు జరిపే అవకాశముందని వార్తలొస్తున్నాయి. అక్టోబర్ 1 లేదంటే 2న సర్పంచ్, ఇతర పాకల వర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గతంలో 2019 జనవరిలో మూడు దశల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఫిబ్రవరి 1వ తేదీన సర్పంచ్‌లు, ఇతర పాలక వర్గాలు ప్రమాణ స్వీకరిం చేపట్టాయి. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ మెంబర్ల ఐదేళ్ల పదవి కాలం 2024 ఫిబ్రవరి 1తో ముగిసింది. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1615 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతంది. సంగారెడ్డి జిల్లాలో 647, సిద్దిపేట జిల్లాలో 499, మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలున్నాయి. జీపీ ఎన్నికల నిర్వహణ కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లల్లో ఉంది. ఇప్పటికే గ్రామాల వారిగా ఓటర్ల జాబితాల్ని సిద్ధం చేస్తున్నారు. ఆ జాబాతాల ఆధారంగా గ్రామంలోని వార్డులను కూడా విభజించే ప్రక్రియపై కూడా కరసత్తు జరుగుతుంది. ఓటర్ల జాబితాలు, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యమయ్యే సిబ్బందికి దశల వారిగా శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఎన్నికలకు వెళ్లేందుకు సర్కార్ సన్నద్ధం

ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ వస్తున్న ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లేందుకు సన్నద్ధమైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనూ బడ్జెట్ ప్రవేశపెట్టింది. వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించడం, రైతు రుణ మాఫీని రెండు దశల్లో లక్ష, లక్షన్నర వరకు మాఫీ చేసింది. మూడో దశలోనూ రూ.2 లక్షల రుణాన్ని కూడా ఆగస్టు 15 లోపు మాఫీ చేసేందుకు సిద్ధమైంది. రుణమాఫీ కార్యక్రమం ద్వారా రైతాంగంలో ప్రభుత్వం పట్ల సానుకూలత ఏర్పడిందనే చెప్పాలి. అలాగే ఇతర పథకాల్ని కూడా అమలు చేయాలని చూస్తుంది. ఇప్పటికే ఉచిత బస్ ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచడం వంటి పథకాలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను కూడా ప్రకటించారు. పింఛన్ డబ్బులు పెంచడం, మహిళలకు రూ.2500, నిరుద్యోగ భృతి వంటి పథకాలపై కూడా ఫోకస్ పెట్టిన ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి సంస్థాగతంగా బలపడాలని చూస్తుంది.

గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవొద్దు

- సీఐ మహేష్ గౌడ్, డాక్టర్ క్రిష్ణమూర్తి, డీవైఎఫ్ఐ రాష్ట కార్యదర్శి వెంకటేష్
- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో 'గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం.. సమాజాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సదాశివపేట

విద్యార్థులు, యువత గంజాయికి, డ్రగ్స్‌కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, స్థానిక సీఐ మహేష్ గౌడ్, డాక్టర్ క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) సంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి అనిల్ అధ్యక్షతలన 'గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం.. సమాజాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై భవిత జూనియర్ కళాశాలలో శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకుంటు న్నారని.. ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరమై కుటు ంబాలకు భారమవుతున్నార న్నారు. జిల్లాల్లో, సదాశివపేట పట్టణంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ కదలికలు కనిపించిన వెంటనే పోలీస్ యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలన్నారు. డీవైఎఫ్ఐ యువజన సంఘం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతహ.. గంజాయి, డ్రగ్స్‌కు బానిసలై ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే గాకుండా చెడు వ్యసనాలకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందన్నారు. దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరమన్నారు. కానీ నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్ష ణను, శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్న దన్నారు. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజా యి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుం దన్నారు. డీవైఎఫ్ఐ నిర్వహించే అవగాహన సదస్సులో, చైతన్యవంతమైన కార్యక్రమాల్లో విద్యార్థులు ,యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత గంజాయి డ్రగ్స్‌కు బానిసలు కాకుండా మంచి ఉన్న తమైన చదువులు చదివి సమాజ అభివృద్ధికి పునాదులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్, డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, రాజు, రవి, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు సాయి, శివ,గోవర్ధన్, యూసుఫ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకరి మృతి..
- నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం



నవతెలంగాణ-చౌటకూర్

రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టి.. 50 మీటర్ల మేర ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘోరమైన ఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని శివ్వంపేట గ్రామ శివారులో గల అకోలా-నాందేడ్ జాతీయ రహదారి 161పై శనివారం తెల్లవారుజామున జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. శివంపేట గ్రామ శివారులో అకోలా నాందేడ్ జాతీయ రహదారిపై శని వారం తెల్లవారుజామున కాలినడకన వెళుతున్న ఓ గుర్తు తెలియని వ్యక్తిని అతివేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహ నం బలంగా ఢీకొట్టింది. అంతేకాకుండా సుమారు 50 మీటర్ల మేర ఈడ్చుకెళ్ళింది. ఈ ఘటనను చూసిన స్థానికు లు హైవే సిబ్బందికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సిబ్బంది మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉందని వెంటనే పుల్కల్ పోలీసులకు సమాచారం అందిం చారు. ఘటనా స్థలికి చేరుకున్న పుల్కల్ పోలీసులు పంచ నామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవేపై ఉన్న సీసీ కెమెరాల ద్వారా ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నామని పుల్కల్ పోలీసులు తెలిపారు.

వీడ్కోలు సమావేశానికి విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు

ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని హెూతి(కే) గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ విజయరెడ్డి గత 15 రోజుల క్రితం బదిలీపై వెళ్లారు. వైరా నుండి బదిలీపై వచ్చిన సురేఖ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే బదిలీపై వెళ్లిన మాజీ ప్రిన్సిపాల్.. ప్రస్తుత ప్రిన్సిపాల్‌పై ఒత్తిడి తెచ్చి 600 మంది విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేయించి శుక్రవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఆదివారం పెట్టాల్సిన చికెన్‌ను నిబంధనలకు విరుద్ధంగా శుక్రవారమే పెట్టించారన్నారు. పైగా తాను ప్రిన్సిపాల్‌గా పని చేసిన సమయంలో సహకరించిన కాంట్రాక్ట్ ముగిసిన ఉపాధ్యాయులను సమావేశానికి పిలవడం.. కొంతమంది బయటి వ్యక్తులను పిలిచి వారిని సన్మానించడాన్ని తప్పుబట్టారు.ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై నూతన ప్రిన్సిపల్ సురేఖను వివరణ కోరగా.. గత తొమ్మిదేండ్లుగా ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపల్ విజయరెడ్డి తన సొంత డబ్బులతో బియ్యాన్ని తీసుకువచ్చి పాఠశాలలో వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న మాట వాస్తవమేనన్నారు. ఈ విషయమై తాము ఉన్నతాధికారులతో అనుమతి తీసుకోకుండా నిర్వహించినట్లు చెప్పారు. సభకు వచ్చి ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పినట్టు తెలిపారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమం ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్
- సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిరసన



నవతెలంగాణ-సంగారెడ్డి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హెూమాన్ని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నుంచి న్యూ బస్టాండ్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లాడుతూ.. గత అక్టోబర్ నెలలో ఇజ్రాయిల్ జెరూసలేం నగరం మీద హక్కు ఉందంటూ గాజాపై పాలస్తీనా ప్రాంతంపై బాంబుల వర్షం కురిపిస్తున్నదన్నారు. ఇజ్రాయిల్ అమాస్ సంస్థ నాయకుడు హనియేనీ హత్య చేయడం తాజా పరిణామాలు చూస్తే మరోమారు పాలస్తీనాపై తమ పట్టు చూపాలని చూస్తున్నద న్నారు. ఇజ్రాయిల్‌కి అండగా అమెరికా దేశం వత్తాసు పాడుతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే విధంగా పాలస్తీనాలో ఉన్మాదానికి తెరలేపారన్నారు. మరోమారు యుద్ధ వాతావరణం తలెత్తే అవకాశం ఉన్నందున ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని వెంటనే ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అమెరికా ఇజ్రాయిల్‌ను కట్టడి చేసి తన యుద్ధసామాగ్రిని ఎగుమతులు దిగుమతులు చేయకుండా ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రపంచ శాంతిని కోరుకునే వారందరూ కూడా యుద్ధాన్ని నివారించేందుకు.. అలాగే ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, యాదగిరి, రేవంత్, నాయకులు అశోక్, కృష్ణ, బాలరాజు, శివ, మహేష్, రాజేష్ తది తరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ మున్సిపాల్టీ అభివృద్ధిపై ఎంపీ సమీక్ష




నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు.. నిలిచిపోయిన పనులపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ.. మున్సిపాల్టీ ప్రధాన సమస్యలైన భవన వ్యర్థాల పారబోత, చెరువులు, కుంటలు కబ్జాలు, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన సబ్‌స్టేషన్, పోస్ట్ ఆఫీస్ లేకపోవడం నిలిచిపోయిన రేడియల్ రోడ్డు 30 పనుల గురించి ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. భవన వ్యర్థాల పారబోత సమస్య ప్రధానమైందని.. రాత్రికి రాత్రి లారీల్లో టిప్పర్‌లో తీసుకు వచ్చి చెరువుల్లో, కుంటల్లో వేస్తున్నారని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈనెల ఆగస్టు 15 తర్వాత మరోసారి సమీక్ష నిర్వహిస్తామని అంతలోపు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, కుంటలకు సంబంధించి బఫర్ జోన్ , ఎఫ్ టి ఎల్ పూర్తి వివరాలు ఇవ్వాలని, చెరువులు కుంటలు చుట్టూ ఫెన్సింగ్ వేయాలని మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డిని ఆదేశించారు. 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి విషయమై మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం మున్సిపల్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి 30 పడకల ఆసుపత్రి ప్రతిపాదన ముందు ఉంచామని పాత మున్సిపల్ ఆఫీస్ దానికి అనుకూలంగా ఉందని వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. సబ్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్ విషయమై సంబంధిత జిల్లా అధికా రులతో ఫోన్లో మాట్లాడి నవంబర్ నెల చివరి వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. రేడియల్ రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయిన విషయం తెలుసుకున్న ఎంపీ సంబంధిత అధికా రులతో ఫోన్లో మాట్లాడారు. తెల్లాపూర్ మున్సిపాలిట హైదరా బాద్ నగరానికి అనుకొని ఉందని నగరంలో ఉన్న అన్ని మౌలిక సదుపాయాలు ఇక్కడ కల్పించాలన్నారు. డిసెంబర్ వరకు తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను ఓ కొలిక్కి తీసుకొస్తామని మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నైబర్ హుడ్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

- గీతం విద్యార్థులకు కేళర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ రాజు నారాయణస్వామి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సైబర్ సెక్యూరిటీని పాఠ్యాంశంగా అభ్యసించే విద్యార్థులందరికీ ఐటీ చట్టం 2000పై అవగాహన తప్పనిసరి అని కేరళ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, కేరళ అవినీతి వ్యతిరేక క్రూసేడర్‌గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ రాజు నారాయణ స్వామి ఐఏఎస్ అన్నారు. 'కృత్రిమ మేధ యుగంలో సైబర్ సెక్యూరిటీ' అనే అంశంపై బీటెక్ సైబర్ సెక్యూరిటీ విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. వారంతా ఐటీ చట్టం-2000తో అనుసంధానం కలిగిన న్యాయ చట్టాలను అధ్యాయనం చేయడంతో పాటు సైబర్ భద్రతకు సంబంధించి ఆ చట్టంలో పొందుపరిచిన చట్టపరమైన నిబంధనలను అర్థం చేసుకోవాలని సూచించారు. సైబర్ భద్రతకు క్వాంటం కంప్యూటింగ్ వల్ల కలిగే ముఖ్యమైన ముప్పు గురించి ఆయన వివరించారు. సైబర్ కిల్ చైన్, ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ అప్రోచ్, ఆర్టిఫిషియల్-డీప్ న్యూరల్ నెట్ వర్క్‌ల యొక్క చిక్కులు వంటి కీలక అంశాలను చర్చించారు. క్లౌడ్ పికేషన్ సమస్యలు, మానవులు- యంత్రాల మధ్య పోటీతో సహా సైబర్ సెక్యూరిటీ రంగంలో మనదేశం ఎదుర్కొంటున్న ప్రత్యేకమైన సవాళ్లను కూడా డాక్టర్ స్వామి ప్రస్తావించారు. పాలనలో అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానంగా, 'అవినీతిని తగ్గించడానికి వ్యవస్థను మెరుగుపరచడమే ఉత్తమ మార్గం' అని డాక్టర్ స్వామి పేర్కొన్నారు. పారదర్శకత, సామ ర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకమైన నేరుగా లబ్దిదార్ల అకౌంట్లలో జమ (డీబీటీ), ఈ-పాలన, ఎం-పాలన వంటి ఉత్తమ విధానాల వల్ల ఆయా ధ్రువీకరణ పత్రాలను నేరుగా ఆన్ లైన్ లో నిర్ధారిత గడువులోగా అందుకోగలుగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఉటంకించారు. అంతకు మునుపు, డాక్టర్ స్వామి తన వినూత్నమైన, చురుకైన పాలనా విధానానికి పేరుగాంచిన పేరుగాంచిన ఒక ముఖా ముఖీ కార్యక్రమంలో గీతం తొలి ఏడాది బీ.టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత, ప్రొఫెసర్ టి.త్రినాథరావు అతిథిని పరిచయం చేయడంతో కార్యక్రమం ప్రారంభం కాగా, సీఎస్ఈ. విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా వందన సమర్పణతో ముగిసింది. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమాలలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

పెండింగ్ ధరణి దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ-సంగారెడ్డి

ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు పెండింగ్‌లోఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కరించాలని, ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలనీ ఆదేశించారు. సక్సేషన్, పెండింగ్, మ్యుటేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ క్రాంతి వల్లూరు, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్ ఉన్న దరఖాస్తులు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని.. తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా ప్రణాళికా బద్ధంగా ప్రతిరోజూ పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేసి పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని చెప్పామన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా మన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్ఓ పద్మజా రాణి, ఆర్‌డీఓ వసంత కుమారి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి పరమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన పి.రాములుకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.39,000 చెక్కును మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తన స్వగ్రామమైన ఖానాపూర్(కె)లోని ఆయన గృహంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో వేల సంఖ్యలో కుటుంబాలకు సీఎంఆర్ చెక్కులను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ అందజేసినట్టు చెప్పారు. వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ అప్లికేషన్లను వెంటనే మంజూరు చేసి లబ్ధిదారులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు సాయాన్ని వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ శాఖ కార్యదర్శి మహమ్మద్ సలీమొద్దీన్ డిమాండ్ చేశారు. బస్తీబాటలో భాగంగో ఆరో రోజైన శనివారం ఆర్యనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జహీరాబాద్ పట్టణ ంలో ఇల్లు, ఇంటి స్థలం కూడా లేకుండా అద్దె ఇళ్లల్లో ఉంటున్న పేదలకు ఇంటి స్థలం ఇచ్చి నిర్మాణానికి ప్రభుత్వం చెప్పినట్టుగా రూ.5లక్షలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. దాంతోపాటు ఆర్యానగర్‌లో రోడ్ల గుండా వెళ్లే మురికి కాలువలపై కల్వర్టులు నిర్మించాలన్నారు. అలాగే కాలనీల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులూ నరేష్, రాజు, లక్ష్మణ్, ముతాబీర్ తదితరులు పాల్గొన్నారు.

మూడో విడత ఐటిఐ అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-సంగారెడ్డి

మూడో విడత ఐటిఐ అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల రెండు నుంచి12 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్ఎస్‌సి మెమో, టీసీ, ఆధార్‌కార్డు, ఆన్‌లైన్ ఫోటోతో సహా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలన్నారు. http://iti.telangana.gov.in వెబ్సైట్‌లో మొబైల్ నెంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. అడ్మిషన్‌కు సంబంధించిన సమాచారాలు ఎస్ఎంఎస్ ద్వారా లిఖిత పూర్వకంగా మొబైల్‌కు వస్తాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కల్హేర్

ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నెలరోజుల క్రితం అమెరికా పర్యటనకు వెళ్లి.. తిరిగి తన స్వగ్రామమైన ఖానాపూర్(కె) గ్రామానికి చేరుకోగా బీఆర్ఎస్ కల్హేర్ మండల అధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆయన్ను శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్‌రెడ్డి, రైతు సమన్వ య సమితిఅధ్యక్షులు పీరయ్య, యువత అధ్యక్షులు పండరి తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేస్తే ఫైన్ వేయండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఇష్టం వచ్చినట్టు చెత్తాచెదారాన్ని రోడ్డు పక్కన వేస్తే వారిపై ఫైన్లు వేయాలని అధికారులను రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్ ఆదేశించారు. డివిజన్లోని రాయసముద్రం చెరువు ప్రాంతంలో కొందరు చెత్తాచెదారాన్ని జంతువుల కళేభారాలను, ఇంటి డిస్మటల్ మెటీరియల్ ను రోడ్డు ఇరువైపులా వేయడం మూలంగా అక్కడ రాకపోకలు సాగించే వారికి దుర్వాసన వెదజల్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే ఈ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగించి రాకపోకలు సాఫీగా జరిగేందుకు కృషి చేయాలని, అదేవిధంగా ఈ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని వేస్తున్న వారి పై ఫైన్లు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, నవీన్ గౌడ్, సంతోష్, రజిని శోభ, మోహన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు బ్రిలియంట్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-జహీరాబాద్

తమ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు విద్యను అభ్యసించిన గిరిజన విద్యార్థి.. హైదరాబాద్లోని క్రీడా పాఠశాలకు ఎంపి కవడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఆ పాఠశాల ప్రిన్సిపల్ విశాల్ అన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన బ్రిలియంట్ స్కూల్ పాఠశాల విద్యార్థి జాదవ్ దేవాన్ష్‌ను పాఠశాలలో సన్మానించి టిసి, మెమోలను అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించిన క్రీడల్లో జాదవ్ దేవాన్ష్ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో.. హకీంపేటలోని క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిల సీటు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి దేవాన్షుతోపాటు వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు. ట్రాఫిక్ నియమ నిబంధ నలు ఉల్లంఘిస్తున్న ఆటోస్టాండ్‌ల వద్ద ఉన్న డ్రైవర్లను పిలిపించి శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్‌లో ప్రజలకు, అంబులెన్సులకు ఎవరైనా అంతరాయం కలిగిస్తే ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆటో వివ రాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించి 'మై ఆటో ఇస్ సేఫ్' అనే స్టిక్కర్లు అతికించుకోవాలని తెలిపారు. లేనియెడల ఆటో యజమానులపై చర్యలు తీసు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్ కాలనీలో డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6వవార్డు బాలాజీనగర్ కాలనీలో మున్సిపల్ జనరల్ నిధులతో ఏర్పాటు చేస్తున్న నూతన డ్రయినేజీ పనులకు మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డిలతో కలిసి శనివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సెక్షన్ ప్రశాంత్, మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

మిర్జాపూర్(బి) పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విషయ అవగాహన పెంపొందిచడానికి ప్రతీ శనివారం వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా ఈ వారం 'చిత్ర లేఖనం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 6 -10 తరగతి విద్యార్థులకు స్టేజి ఫీవర్ పోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు.

దానం నాగేందర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు..



నవతెలంగాణ-జహీరాబాద్

అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల దానం నాగేందర్ వ్యవహరించిన తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు బండి మోహన్, పట్టణ అధ్యక్షులు ఎర్రోళ్ల శివప్ప అన్నారు. నిండు అసెంబ్లీలో ఇష్టారీతిన దుర్భాష లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలకు ఇది నిదర్శనమని దుయ్యబట్టారు. వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దానం నాగేందర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల ఎమ్మెల్యేకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలన్నారు.

సమస్యల పై గ్రామస్తులు చర్చ



నవతెలంగాణ-జిన్నారం

కాజిపల్లి ప్రాంతంలో వివిధ సమస్యలు, డ్రైనేజీకి సంబంధించిన వివిధ అంశాలపై గ్రామస్తులు స్థానిక నేతలు, యువకులు శనివారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనా రాయణ, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, కాజిపల్లి జేఏసీ చైర్మన్ దండే రమాకాంత్ బృందం పలువురు స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు. పరిశ్రమల కాలుష్యం డ్రైనేజీ తదితర అంశాలపై నినాదాలు చేశారు.

జిల్లా పోలీసుల పనితీరు బేష్..

- నిషేధిత మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కుపాదం మోపాలి
- నూతన చట్టాల గురించి అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- డయల్ 100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలి
- ఐజీ వి.సత్యనారాయణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు భేష్‌గా ఉన్నదని.. నిషేధిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని మల్టీ జోన్-2 ఐజీ వి.సత్యనారాయణ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యాలయ ఆవరణ, పోలీసు పరేడ్ గ్రౌండ్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ నూతనంగా ప్రారంభించిన సైబర్ ల్యాబ్, పోలీసు క్యాంటీన్, వాటర్ ప్లాంట్ గురించి, జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, రోడ్డు ప్రమాదాల నిర్వరణకు తీసుకున్న చర్యల గురించి ఐజికి వివరించారు. పోలీసు అధికారులతో ఐజి మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువ అక్రమ రవాణా జరగటానికి అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా గుండా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మట్కా, గంజాయి, పేకాట వంటి నిషేధిత ఆటలు ఆడడానికి వెలులేదని, ఎవరైనా మట్కా నిర్వహిస్తున్నట్లుగాని, గంజాయి పండించినా, అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, మట్కా, పేకాట ఆడుతున్నట్లుగాని గుర్తించినట్లయితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. జిల్లాలో ఎవరైన పై చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడనన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు, అల్మాస్ లైట్స్ ఏర్పాటు చేయడం, అదేవిధంగా బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్-100 కాల్స్ విషయంలో బ్లూకోర్ట్ సిబ్బంది త్వరితగతిన స్పందించాలని, అతి తక్కువ కాల వ్యవధిలో నేర స్థలాన్ని చేరుకున్నట్లైతే నేరం యొక్క గ్రావిటీని తగ్గించవచ్చు అని, నేరం జరగకుండ ఆపవచ్చు అన్నారు. అధికారులు సిబ్బంది పోలీసు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సత్ ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఫిర్యాది సమస్యను ఓపికగా విని, వారి సమస్య పరిష్కారం దిశగా సూచనలు చేయాలన్నారు.

అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 356 మందిపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని, గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలకు ఏర్పాటు చేసిన ఎస్- ఎన్ఏబి ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం చేపట్టిన 'మై ఆటో సేఫ్' అనేది ఓ మంచి కార్యక్రమం అన్నారు. పరిశ్రమల రక్షణ, ఉద్యోగుల రక్షనార్థమై సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ చేస్తున్న కృషి, జిల్లా యంత్రాగం పనితీరు వలన రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా ముందు వరుసలో నిలిచిందని, సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు భేష్‌గా ఉందన్నారు. జిల్లా ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు కలిసి నేరాలకు పాల్పడినట్లైతే ఆర్గనైజ్డ్ క్రైమ్ గా పరిగణించి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి, ఇతర మాదకద్వ్యాల సమాచారం తెలిసినట్లైతే ఎస్- ఎన్ ఏ బి నెంబర్: 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

హాస్యాస్పదంగా జాబ్ క్యాలెండర్



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ హాస్యాస్పదంగా ఉన్నదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా.. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. పైగా అసెంబ్లీలో ఏ చర్చ చేయకుండా ఒక జ్యాబ్ క్యాలెండర్‌ను ప్రకటించినా..దానికి చట్టబద్ధత కల్పించకుండా తూతూమంత్రంగానే ప్రకటించారన్నారు. నిరుద్యో గులకు భరోసా కల్పించే విధంగా జాబ్ క్యాలెండర్ లేదన్నారు. తేదీలతోపాటు ఎన్ని ఖాళీలున్నాయో ప్రకటిస్తే బాగుండేదన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లిం చాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు సుమారు 6 నెలల వేతనాలు చెల్లించక పోవడంతో వారితోపాటు వారి కుటుంబం కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నదన్నారు. ఈనెల 10 తారీకు లోపు ఆరు నెలల వేతనాలు పూర్తిగా చెల్లించకపోతే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. వెంటనే పంచాయతీ జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.



టీచర్లు కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విద్యారంగాన్ని మెరుగుపరిచేందుకు టీచర్లు కలిసికట్టుగా పని చేయాలని డీఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. నాగలిగిద్దలో కాంప్లెక్స్ మీటింగ్‌ను శనివారం నిర్వహించి.. టీచర్లకు అవగాహన కల్పించారు. అంతకుముందు కేజీబీవీ విద్యాలయానికి స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులను ఈ క్లబ్ ఈవెంట్స్, గేమ్స్, ఈఓలేషన్ క్విజ్ కాంపిటీషన్లో మెరుగుపరిచేలా అవగాహన కల్పించారు. టీచర్లకు, విద్యార్థులకు మధ్య సంబంధాన్ని గురించి వివరించారు. అనంతరం టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ డీఈఓను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, ఎంఎన్ఓ ఈరాలాల్, కాంప్లెక్స్ హెచ్ఎంస్ శంకర్, రవీందర్ రావు, ఆర్పీలు రాఘవేందర్ గౌడ్, ప్రశాంత్, హనుమంత్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- మహిళా సాధికారికతకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలి
- డిస్ట్రిక్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ లలిత కుమారి





నవతెలంగాణ-గుమ్మడిదల

మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని.. మహిళా సాధికారికత ప్రభుత్వాలు మరింత పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని డిస్ట్రిక్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ లలిత కుమారి అన్నారు. జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో మిషన్ శక్తి వంద రోజుల స్పెషల్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతువేదికలో మహిళలకు అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి లలిత కుమారితో పాటు డీఎల్పిఓ అమృత, అదనపు డీఆర్డిఓ జంగారెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ గంగాభవాని, ఎస్సై మహేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. మహిళలు అంటే అబల కాదు. . సబల అని అన్నారు. మహిళల పట్ల చిన్నచూపు చూడొద్దని..మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అత్యున్నత చట్టసభల్లో చట్టాలు రూపొందించే శక్తి కలిగిన మహిళలకు అవకాశం కల్పించాలన్నారు. అవ్వాయిలకు 21 ఏండ్లు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించినప్పటికీ అక్కడక్కడ అనుకోని ఘటనలు జరుగుతున్నాయన్నారు. అటువంటి ఘటనలు కూడా చోటు చేసుకోకుండా మహిళలకు అత్యున్నత చట్టసభల్లో చట్టాలను రూపొందించే అవకాశం కల్పించాలన్నారు.

తల్లిపాల వారోత్సవాలు..

మహిళా సాధికారికత అవగాహన సదస్సులో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరువు ప్రాజెక్టు అధికారి, సీడీపీఓ జెరాం నాయక్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, అంగన్వాడీ సూపర్వైజర్ కవిత హాజరయ్యారు. పిల్లలు పుట్టిన గంట సేపటకే ముర్రు పాలను అందించాలని.. పౌష్టిక రోగనిరోధక శక్తి కలిగిన ముర్రుపాల గురించి వివరించారు. ప్రతీ బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పకుండా పట్టాలన్నారు. అనంతరం వివిధ గ్రామాల చిన్నారులకు పాలామృతంతో అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శివ కుమార్, డిస్ట్రిక్ చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ గడ్డం పల్లవి, ఎంపీవో దయాకర్‌రావు, మండల సమైక్య సంఘాల అధ్యక్షురాలు అనురాధ, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, వివిధ గ్రామాల మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-జహీరాబాద్

చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ సూరి కృష్ణ అన్నారు. స్థానిక జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరి కృష్ణ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిత్యజీవితంలో సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. పోక్సో, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చటటం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేస్తూ సమాజానికి ఆదర్శవంతంగా, ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో లేదా 1098కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు సోమశేఖర్ గ, రుద్రయ్య స్వామి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలం టీర్లు, కళాశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు రోడ్డు ఎక్కడంపై గురుకులంలో విచారణ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు రజని బదిలీకి నిరసనగా.. ఇటీవల ఆ పాఠశాల విద్యార్థులు జాతీయ రహదారిని దిగ్బంధం చేసిన విషయం విధితమే. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి.. ఈనెల 1న గురుకుల పాఠశాల తనిఖీ చేసి ఘటనపై ఆరా తీశారు. అయితే ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో విచారణకు ఆదేశించారు. అందులో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల విద్యాధికారి దశరథ్ శనివారం రోజున లింగంపల్లి గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు జాతీయ రహదారిపై ధర్నా, దిగ్బంధం చేయడంపై పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం గురించి ఆరా తీశారు. ఘటనకు గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. విద్యార్థులు పాఠశాల నుంచి వెళ్లి జాతీయ రహదారి పై బైటాయించేంత వరకు మీరు ఏం చేస్తున్నారని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ధర్నా చేపట్టిన రోజు ప్రిన్సిపల్ అందుబాటులో లేకపోవడంతో పాటు, రిజిస్టర్లో ఎక్కడ నమోద్ చేయకపోవడంతో.. ప్రిన్సిపల్ నిర్లక్ష్యాన్ని నివేదికలో కలెక్టర్ కు సమర్పించ నున్నట్టు ఎంఈఓ తెలిపారు. అలాగే ఉపాధ్యాయులను విద్యార్థులను వేరువేరుగా ప్రశ్నించి.. ఘటనకు సంబంధించిన కారణాన్ని తెలుసుకున్నారు. గురుకులంలో క్రమశిక్షణతో ఉండాలని చదువుపై దృష్టి కేటాయించాలని.. తను చదువుకునే నాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.

ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి వీవీఆర్ ఫౌండేషన్ తరఫున తమ సంపూర్ణ సహకారం అందిస్తారని రాష్ట్ర కార్మిక నాయ కులు వరప్రసాద్ రెడ్డి అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని బీ.సీ కాలనీలో నూత నంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠకు లక్షా యాభై వేల రూపాయల విరా ళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటా మన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, కాలనీ వాసులు కౌన్సిలర్ వి.చంద్రారెడ్డికి, స్థానిక కౌన్సిలర్ గోపాలమ్మకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం వి.వరప్రసాద్ రెడ్డిని, కౌన్సిలర్ గోపాలమ్మ దంపతులను, యువత దంపతులు ప్రత్యూష ప్రవీణ్‌రెడ్డిలను నిర్వాహ కులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజ్ గోపాల్, నర్సింహా రాజు, ఆలయ కమిటీ సభ్యులు యాదమ్మ, అరుణ, మహేశ్వరి, విశ్వనాథ్, నాగరాజు, విశ్వనాథ్, సత్యనారాయణ, వెంకటేష్, స్వామి, బీరప్ప, భాను చారీ, సుదీప్, రాజశేఖర్, శైలేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మహోత్సవం లక్ష్యాలను సాధించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వన మహోత్స వం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని ఖాళీ జాగాలు, పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలో మొక్కల పెంపకానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి,ఆర్వో మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ,కల్పన ఉపేందర్ రెడ్డి,కొల్లూరు చంద్రకళ గోపాల్,నవనిత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి,బోయిని బాలమణి బాలరాజ్,కోఆప్షన్ సభ్యులు తలారి రాములు,చౌటకూరి మహిపాల్ రెడ్డి సీనియర్ నాయకలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాళ్లకత్వలో క్రషర్లను నిలిపివేయాలి



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో నిర్వహిస్తున్న క్రషర్స్ క్వారీల అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ.. తహసిల్దార్, ఆర్‌డీఓ ఇరిగేషన్, డీఈ, ఈఈకి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ సంబంధిత, అధికారులకు వినతి పత్రాలు, ఫిర్యాదులు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ.. సోలక్‌పల్లి రెవెన్యూ రాళ్లకత్వ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 286 భూమిలో పెద్దచెరువుకు సమీపంలో ఏర్పాటు చేస్తున్న కంకర, క్వారీ క్రషర్ల నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలన్నారు. మరోపక్క ఈ స్థలంలోనే మొండికుంటతో పాటు రైతుల అసైన్ పొలాలు, దళితుల భూములు ఉన్నాయన్నారు. కాబట్టి క్రషర్ల నిర్వాహణ, అనుమతులు లేకుండా వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లకతో యువ నేతలు ఆది రామకృ ష్ణ, జింక రవి, శ్రీనివాస్, మహేష్ , జింక గణేష్, శివా నగర్ అమేర్ హుస్సేన్, బాలు ,నవీన్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

నవతెలంగాణ-జోగిపేట

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని అందోల్ జోగిపేట మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ అన్నారు. శనివా రం వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భూమమ్మ, అంగన్వాడి టీచర్ విజయ, సుమిత్ర, ఆశ వర్కర్ శిరీష, మహిళలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి

అసైన్డ్ భూ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు



నవతెలంగాణ-నిజాంపేట : అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అసైన్డ్ భూములపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టాలని అసైన్డ్ భూ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పించాలని. అసైన్డ్ భూముల చట్టం 1977ను రద్దు చేసి కొత్త బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. అసైన్డ్ భూములు అమ్మకం, కొనుగోలు, మార్టిగేజ్, గిఫ్ట్ డీడ్‌లు రిజిస్ట్రేషన్ కార్యాలయాల ద్వారా జరగాలని ప్రత్యేక జీవో తీసుకోరావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు చిన్న సన్నకారి రైతులను దృష్టిలో ఉంచుకొని రైతుల పక్షాన నిలబడాలన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్చార్జి మంత్రి కొండా సురేఖలు దృష్టి సారించి బడ్జెట్ సమావేశాల్లో బిల్లును ప్రతిపాదించేలా కృషి చేయాలని ఆయన కోరారు.

హార్టికల్చర్‌ను పరిశీలించిన డీఆర్‌డీఓ శ్రీనివాసరావు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మెదక్ డిఆర్డిఓ శ్రీనివాసరావు హార్టికల్చర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పంపాంట్స్ అభివృద్ధి చేయాలన్నారు. కాంపౌండ్స్ నిర్మించేవారు మండల కేంద్రంలోని అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ శశిరేఖ, మమత, గ్రామ కార్యదర్శి నరసింహ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మెదక్-బొడ్మట్ పల్లి రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించాలి

నవతెలంగాణ-పాపన్నపేట



అల్లాదుర్గం-మెటల్ కుంట, మెదక్-బొడ్మట్ పల్లి రహదారులను జాతీయ రహదారులుగా గుర్తించి అభివృద్ధి చేయాలని జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జోగినాథ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రెండు రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించి నాలుగు లైన్లుగా విస్తరించాలన్నారు. తద్వారా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. నిత్యం వాహనాల రద్దీ పెరుగుతున్నందున రోడ్డు విస్తీర్ణం పెంచాలని కోరారు. జాతీయ రహదారులుగా రోడ్లను అభివృద్ధి చేస్తే ఉమ్మడి జిల్లాలోని సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్‌తో పాటు కర్ణాటక మహారాష్ట్రలోని ప్రాంతాలకు వెళ్లడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ విషయమై కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, బండి సంజయ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావులను కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఆయన వెంట రవిశంకర్, బస్వరాజు, రమేష్, రాజేష్ ఖన్నా, తదితరులున్నారు.

వ్యాయామంతోనే మనిషి ఆరోగ్యం

ఎస్సై శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని ఓపెన్ జిమ్ గ్రౌండ్లో ఆరోగ్యమే మహాభాగ్యం గ్రూప్ సభ్యులు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి వ్యాయామం లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. అందులో భాగంగానే స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి గ్రూప్ సభ్యులతో వ్యాయామం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం, నడక, పరిగెత్తడం లాంటివి తప్పనిసరి చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి ఒక్కరు ఉదయం 6 గంటలకు వ్యాయామం చేయాలని, వ్యాయామం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. వ్యాయామం చేసినట్లయితే ఎలాంటి వ్యాధులు దరిచేరవన్నారు. పూర్వకాలంలో ప్రజలు ఉదయం నాలుగు గంటలకు లేచి బోర్ బావుల వద్దకు వెళ్లేవారని, వ్యవసాయ పనులు చేయడంతో వారు ఆరోగ్యంగా ఉండే వారన్నారు. ఇప్పటికైనా యువత ప్రతిరోజు వ్యాయామం, రన్నింగ్, వాకింగ్ లాంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బట్టి మహేష్, జిపి స్వామి, రైటర్ వినోద్, నాయిని వెంకటేష్, బజార్ వినయ్, పంజా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం


నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ముది రాజ్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 5వ తేది నుంచి 9వ తేది వరకు రోజువారీగా చేయాల్సిన కార్యక్రమాలను మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, మెప్మా సిబ్బందికి తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, పిడి మెప్మా ఇందిరా, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, శ్రీనిధి అధికారి,మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ చింతల మధు,వార్డ్ఆఫీసర్లు,మెప్మా ఓబీలు, మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

నర్సాపూర్ ఎస్సైగా లింగం


నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ ఎస్సైగా బి లింగం శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. .ఇప్పటివరకు ఎస్సైగా పనిచేసిన పుష్ప రాజ్ కామారెడ్డి జిల్లా రాజంపేటకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లా తొగుట ఎస్సైగా పనిచేసిన బి లింగం నర్సాపూర్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ లింగం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం

నవతెలంగాణ-కౌడిపల్లి



మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చందన అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పురోహితులు మేట్టు రాములు శర్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

కల్వకుంటలో దోమల నివారణకు చర్యలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శనివారం దోమల నివారణకు చర్యలు చేపట్టామని ఇంచార్జ్ గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల నేపథ్యంలో గ్రామంలో దోమలు ప్రభలకుండా గ్రామంలో ప్రధాన వీధుల గుండా గడ్డి మందు పిచికారీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు.

మహిళలతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్

నవతెలంగాణ-తూప్రాన్



ఆడబిడ్డలను అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కేటీఆర్, కౌశిక్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ నాయకులకు రాజకీయ ప్రయోజనం తప్ప తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీపై, ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చేస్తున్నారన్నారు. కౌశిక్ రెడ్డి శవ రాజకీయం చేసి ఎమ్మెల్యేగా గెలిచి విచ్చలవిడిగా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 మాసాలలోపే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందన్నారు. ఇది జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగే నర్సింగ్ రావు, ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

అంతటా రోడ్లు వేశారు... మరి మాకు రోడ్డు వేయరా

నవతెలంగాణ-నార్సింగి




ప్రభుత్వాలు మారినా, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సర్పంచులు ఎంతోమంది నాయకులు, అధికారులు మారినా తమ సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదని నార్సింగి పట్టణ కేంద్రంలోని 2,7వ వార్డు ప్రజలు వాపోతున్నారు. తాజా మాజీ సర్పంచ్ ఎల్లం అశోక్ గుప్తా హయాంలో పట్టణ కేంద్రంలో దాదాపు అన్ని వాడలలో దాదాపు 95 శాతం సీసీ రోడ్లు పూర్తి అయినా తమకు మోక్షం లభించలేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పట్టణ కేంద్రం నుంచి జాతీయ రహదారి 44కు ప్రత్యామ్నాయ మార్గంగా, పరిసర ప్రాంతాల పొలాలకు, రైస్ మిల్లులకు వెళ్ళే ఈ దారి రెండవ వార్డు నుంచి పానాది గుండా వెళుతుంది. ఇక్కడి నుంచే వెళ్ళే వారికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు నిత్యం పదుల సంఖ్యలో ఈ దారిపై రాక పోకలు సాగిస్తాయి. నాట్లు వేసే సమయంలో, కోతల సమయంలో వాహనాల రాక పోకలు మరింత పెరుగుతాయి. ఈ దారిలోని గుంతలలో నిత్యం నీరు నిలువ ఉండి ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక వర్షం పడినప్పుడు ఇక్కడి పరిస్థితి మరీ దారుణంగా మారిపోయి ప్రయాణం దాదాపు అసాధ్యంగా మారుతుంది. మొండిగా వెళ్ళడానికి ప్రయత్నించిన వారి ద్విచక్ర వాహనాలు గుంతలలో నీరు చేరడం వల్ల, బురదమయంగా మారడం వల్ల అదుపు తప్పి పడిపోయిన సందర్భాలు అనేకం. కనీసం కాలినడకన వెళ్లాలన్నా కుదరనంతగా పరిస్థితి దారుణంగా మారిపోతుంది

కాలినడక కూడా సాధ్యం కాదు

ఇక ఏడవ వార్డు (బోడాయి కుంట) దారి విషయానికి వస్తే ఇక్కడి ప్రజలకు మీర్జా పల్లి రైల్వే స్టేషన్, శేరి పల్లి, చిన్న శంకరం పేట్ ఇతర ప్రాంతాలకు వెళ్ళాలంటే ఇది దగ్గరి దారి. పట్టణ కేంద్రం నుంచి ట్రెయిన్‌లో ఇతర ప్రదేశాలకు వెళ్ళే వారికి ఈ దారి ఇతర దారుల కంటే ఇది చాలా అనువైనది. కానీ ఇక్కడ ఏడవ వార్డులోని మురుగు నీరు ప్రవహిస్తుండడం వల్ల గుంతలలో నీరు నిలువ ఉండి, బురద నిండిపోయి ప్రయాణికులకు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. వర్షా కాలంలో మురుగు నీరుకు వర్షం నీరు తోడవడంతో వాహనాల రాకపోకల మాట అటుంచితే కనీసం కాలి నడక కూడా సాధ్య పడడం లేదు.

ప్రజల గోడు పట్టించుకునేదెవరు

రెండు వార్డుల వారు ఎన్నో సార్లు తమ గోడును నాయకులతో, అధికారులతో వెళ్ళ బోసుకున్నా ఎవరూ పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సర్పంచ్ అశోక్ హయాంలో మిర్జాపల్లి , పట్టణ కేంద్రంలో నుంచి ఏడవ, రెండవ వార్డులను కలుపుతూ పానాది మీదుగా జాతీయ రహదారి వరకు సీసీ రోడ్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టినా కొన్ని కారణాల వల్ల పనులు నిలిపి వేశారు. పరిష్కారం అవుతుందనుకున్న సమస్య అలాగే ఉండి పోవడం పట్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇకనైనా తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వేసి తమ సమస్యను పరిష్కరించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

నరేష్, విద్యార్థి, బోడాయి కుంట, నార్సింగి.



మా వార్డు లో ఉన్న పరిస్థితి గురించి చాలా సార్లు అధికారులకు, నాయకులకు విన్నవించాము. మాకు రోడ్డు సరిగ్గా లేదు. ఇప్పుడున్న రోడ్డు పరిస్థితిలో వాహనం మాట అటుంచితే కనీసం కాలినడక కూడా సాధ్యం కావడం లేదు. ఎన్నికల అప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు గురించి హామి ఇస్తున్నారే తప్పా, నేటి వరకు రోడ్డు వేయలేదు. రోడ్డుపై మురుగు నీరు నిలువ ఉండి, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వల్ల దోమల బెడద కూడా ఎక్కువగానే ఉంది. వర్షా కాలం కావడం వల్ల రోగాలు ప్రబలే అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను.

ఇచ్చిన హామీలను మరుస్తున్నారు

నాగమణి, 7 వ వార్డు, నార్సింగి.



ప్రతి సారి ఎన్నికలప్పుడు రోడ్డు వేస్తామని హామీ ఇస్తున్నారు, గెలిచినాక మరిచిపోతున్నారు. రోడ్డు వేయమని పంచాయితీ కార్యాలయంలో ఎన్నో సార్లు విన్నవించుకున్నాము. అయినా ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. గతంలో రోడ్డు వేయడానికి కంకర, ఇసుక తీసుకు వచ్చి పోశారు. ఏమయిందో గాని ఇక్కడి నుంచి ఆ సామగ్రిని ఎస్సి వాడలో రోడ్డు నిర్మాణం కొరకు తరలించారు. తనకు కనీసం మిషన్ భగీరథ నల్లా, మురుగు నీటి కాలువ కూడా లేదు. దాని గురించి కూడా చాలా సార్లు విన్నవించాను. రేపు మాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నారు తప్పా సమస్యను పరిష్కరించడం లేదు. వెంటనే పట్టణ కేంద్రంలో ఇతర రోడ్లు నిర్మించినట్టుగానే ఇక్కడ సీసీ రోడ్లు నిర్మించాలి. తనకు నల్లా కనెక్షన్, మురుగు కాలువ నిర్మించాలి.

పై అధికారులకు నివేదిక పంపిస్తా

నాగభూషణం, పంచాయితీ కార్యదర్శి, నార్సింగి.



రెండవ వార్డు, ఏడవ వార్డులో రోడ్డు దుస్థితి తన దృష్టికి వచ్చింది. సీసీ రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉందని తెలిసింది. అది ఖర్చు తో కూడుకున్న పని కావడం, ప్రస్తుతానికి పాలక వర్గం లేనందు వల్ల సీసీ రోడ్డు నిర్మాణం సాధ్యం కాకపోవచ్చు. సిబ్బందితో పాటు ఆ వార్డులను సందర్శించి, పై అధికారులకు నివేదిక పంపిస్తాను. తాత్కాలికంగా మట్టి వేసి మరమ్మత్తు చేయడానికి వీలు ఉంటే, పై అధికారులను సంప్రదించి వెంటనే మట్టి పోసి సమస్యను పరిష్కరిస్తాను.

తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాసన, సీమంతాలు









నవ తెలంగాణ-మెదక్ టౌన్

తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని, పుట్టినబిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ప్రీస్కూల్ విద్యాబోధన జరుగుతోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి (పీడీ) బ్రహ్మాజీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని పిట్లంబేస్‌లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీడీ బ్రహ్మాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని పిల్లలకు రోగ నిరోధకశక్తినిస్తాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రీస్కూల్ బోధన చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, కౌమారదశలోని బాలికలకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సీడీపీవో నీలిమ కిరణ్, సూపర్‌వైజర్ జయంతి, కౌన్సిలర్ గాయత్రి, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్మరణ, మహిళా శక్తి కేంద్రం బాధ్యులు సంతోషిణి, సఖి సెంటర్ బాధ్యులు రేణుక, ఆశా వర్కర్ మంజుల, బాలింతలు, గర్భవతులు, అంగన్‌వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

ప్రతి గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన తర్వాత పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అంగన్వాడి టీచర్ ఏ. వనజ పేర్కొన్నారు. చేగుంట మండలం గొల్లపల్లి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తప్ప, ఇతర పదార్థాలు పట్టకూడదని, తల్లి మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని, బిడ్డ, తల్లికి అనుబంధం ఉండేలా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు తల్లి పాలే కొనసాగించాలన్నారు. అంగన్వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలకు రోజు పాలు, గుడ్లతోపాటు అనుబంధ పోషకాహార పదార్థాలు అందిస్తున్నామన్నారు. అలాగే వీరికి కేంద్రంలోని ఏఎన్ఎం, ఆశల ద్వారా వైద్య సౌకర్యాలు అందిస్తున్నామని, అలాగే ఈ మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఈ వర్షాకాల సీజన్లో ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్, ఏఎన్ఎం, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట, నార్లాపూర్, నందగోకుల్, గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అన్న ప్రసన్న కార్యక్రమాలు కూడా జరిపిస్తున్నామన్నారు. ఆగస్టు 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, జెడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి హెడ్మాస్టర్ రవీందర్, అంగన్వాడి టీచర్లు ఫర్జానా, పద్మ, రాజమణి, లలిత, ఆశా వర్కర్లు పావని, పద్మ, పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

పోతాన్ పల్లి గ్రామంలో ఒకటవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు బాలింత మహిళలకు తల్లిపాల (ముర్రుపాలు) ప్రాముఖ్యతను వివరించారు. తల్లి పాలు ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాల సంపూర్ణ మిశ్రమాన్ని అందిస్తుందని తెలిపారు. పిల్లల్లో .రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ప్రసవానంతర రక్తస్రావం తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. రొమ్ము, అండాశయ క్యాన్సర్ వ్యాధుల బారిన పడకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిద్ధమ్మ, లలిత,ఏఎన్ఎం నవనీత, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఆశా కార్యకర్త స్వప్న, రేణుక,సెహగల్ ఫౌండేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి, సీపీ షబానా,ఎమ్ ఎల్ హెచ్ పి సోనీ, మొగులమ్మ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవరోజు తల్లిపాలపై తల్లులందరికీ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని, ఇట్టి ఆహారంతో పాటు 24 నెలల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మెహతా, అంగన్వాడి టీచర్ జ్యోతి, ఏఎన్ఎం వినోద, ఆశ కార్యకర్తలతో పాటు గర్భిణీలు, బాలింతలు, ఇతర తల్లులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ మూడవ సెంటర్ లో అంగన్వాడీ టీచర్ సంతోషి రాణి ఆధ్వర్యంలో, జప్తి శివునూర్ గ్రామంలోని ఒకటి, రెండు సెంటర్ లలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, నార్సింగి పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, పీహెచ్ఎన్ఎం రేణుకలు, జప్తి శివునూర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాతలు తల్లి పాల విశిష్టత గురించి వివరించారు. గర్భిణీ స్త్రీ ప్రసవం అయిన అనంతరం ముర్రుపాలు ఏ విధంగా, ఎప్పుడు ఇవ్వాలి, అలాగే తల్లి పాల వలన కలిగే లాభాల గురించి వివరించారు. గర్భిణీలు ప్రతి నెల కచ్చితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, ఐరన్ మాత్రలు వేసుకోవాలని, సమయానికి పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. బిడ్డకు పాలిచ్చే విధానాన్ని తల్లులకు డెమో చేసి చూపించారు. మండల కేంద్రంలో డాక్టర్ రవికుమార్, పీహెచ్ఎన్ఎం రేణుక, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, ఏఎన్ఎం రేణుక, శాంతలు పాల్గొనగా జప్తి శివునూర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాతతో పాటు అంగన్వాడీ టీచర్లు శివలక్ష్మి, రేఖ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లులు, కిషోరబాల బాలికలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-చిలిపిచేడ్

సాధారణ బదిలీపై వెళుతున్న అంతారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవిశంకర్ రెడ్డిని తాజా మాజీ సర్పంచ్ జక్కపల్లి అశోక్ గౌడ్, గ్రామ ప్రజలు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని గ్రామానికి ప్రజలకు కార్యదర్శి విస్తృత సేవలను అందించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యదర్శి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడంలో తన వంతు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరహరి, వార్డు నెంబర్‌లు, చెన్నయ్య, దుద్దాల ప్రకాశం, పూన్య నర్సింగ్, గొల్ల కొమురయ్య, బర్మవత్ రవీందర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామ కార్యదర్శి ఆరీఫ్ హుస్సేన్ బదిలీ అయ్యారు. బదిలీ అయిన ఆరీఫ్ హుస్సేన్‌కు గ్రామ ప్రజలు శనివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆరీఫ్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శిగా దాదాపు 5 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నానని తనకు అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పనిని తూచా తప్పకుండా సకాలంలో నిర్వహించానని తెలిపారు. నందిగామ ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా అవార్డు రావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు తనను ఎంతో మర్యాద, ప్రేమపూర్వకంగా పలకరించేవారని వారందరినీ విడిచి వెళ్లిపోతుంటే చాలా బాధగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామాన్ని ఎన్నటికీ మరచిపోనన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లద్ధ ప్రీతి రాజగోపాల్, తాజా మాజీ ఉపసర్పంచ్ రాజం, ఎంపీటీసీ లద్ద సురేష్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్ గౌరీ, బాల్రెడ్డి, బాజీ తిరుమలయ్య, ఆకుల రమేష్, రైతు సమన్వయ సమితి మెంబర్ శ్రీనివాస్, నర్సింలు, నాగయ్య, వినోద్, దాసు, గ్రామపంచాయతీ సిబ్బంది పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నార్సింగి



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచానూరి రాజేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని కాస్లాపూర్ గ్రామానికి చెందిన ఏశబోయిన శంకర్, సిద్ది రాములులకు రూ. 15 వేల చొప్పున, మల్లేశంకు రూ. 40 వేలు మంజూరు కాగా, శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకోలేని నిరుపేదలకు సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా లబ్దిదారులు, నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అంచనూరి రాజేష్, సత్యనారాయణ, స్వామి, సుధాకర్, చందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో బోనాల పండుగ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నగరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేత వేషధారణ వేయించి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో కనులకు విందుగా కనిపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమారాణి మాట్లాడుతూ బోనాల పండగ అంటే ఏమిటో విద్యార్థులకు తెలియజశారు. మొట్టమొదటిసారిగా పాఠశాలలో ఇలాంటి బోనాల పండుగ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులలో ఉండే నైపుణ్యతను బయటకు తీయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

అధికార దురహంకారంతో కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నార్సింగి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేల పట్ల, ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో అసెంబ్లీ సాక్షిగా ప్రవర్తించిన తీరుపై బీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి భూపతి రాజు మండి పడ్డారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుందాగా తన స్థాయికి తగ్గట్టుగా వ్యవహరించకుండా మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒక వీధి రౌడిలాగా వ్యవహరిస్తూ బూతులు మాట్లాడడం, బెదిరించడం ఎంత వరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికార దురహంకారంతో వ్యవహరిస్తున్నారని, నాగేందర్ బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి, స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. బయట తిరగనివ్వనని అంటున్నారని, రాష్ట్రం ఆయన జాగీరు కాదన్న విషయం తెలుసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, సమైఖ్య రాష్ట్రంలో పెద్ద పెద్ద నాయకులతో పోట్లాడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్న చరిత్ర కలదని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, అధికారం శాశ్వతం కాదన్న విషయం తెలుసుకోవాలన్నారు. తదనుగుణంగా ప్రవర్తనను మార్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు ఇకనైనా నోరును అదుపులో ఉంచుకుని హుందాగా ప్రవర్తించాలని, లేక పోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని భూపతి రాజు హెచ్చరించారు.

నవతెలంగాణ సిద్దిపేట

ఆదివారం | 04 ఆగస్టు 2024 | www.navatelangana.com

కోర్టు నిర్మాణానికి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి



నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన జూనియర్ సివిల్ కోర్టు నూతన భవనం, క్వార్టర్స్ భవనాల నిర్మాణానికి త్వరితగతిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. కోర్టు నిర్మాణం కోసం సేకరించిన స్థలాన్ని జూనియర్ సివిల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వీ.తరణి, ఆర్అండ్‌బీ డీఈ వెంకటేష్‌తో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శనివారం పరిశీలించారు.ఇదివరకు కొనసాగుతున్న పాత కోర్టు భవనాన్ని పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. ఆమె వెంట కోర్టు సూపరింటెండెంట్ సుధాకర్, దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీఎస్.బాపూ రావు, న్యాయవాదులు సంజీవరెడ్డి, కాస్తి శ్రీనివాస్, నాగరాజు, శ్రీరామ్ రామకృష్ణ ప్రభు, ఎం.సంతోష్ కుమార్, భూపతి, చంద్రం, కోర్టు సిబ్బంది పలువురున్నారు

అథ్లెటిక్స్ క్రీడలోల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



నవతెలంగాణ - సిద్దిపేట

అథ్లెటిక్స్ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు గ్యాదర్ పరమేశ్వర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ తల్లిదండ్రులకు, శిక్షకులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకట స్వామి గౌడ్ , జిల్లా అధ్యక్షులు ఏర్వ అశోక్, జిల్లా రెజ్లింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి కడకంచి ఉప్పలయ్య, జిల్లా టేన్నికోయిట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాథమ్ రాజ్ కుమార్, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కనకయ్య, శిక్షకులు ప్రభాకర్, కృష్ణ కుమార్, నిశాంక్ గౌడ్, సాయి కిరణ్, విల్సన్, సీనియర్ అథ్లెట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

- మున్సిపల్ ఇంచార్జి కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ని అధికారులతో కలిసి మున్సిపల్ ఇంచార్జి కమిషనర్‌ప్రేరణ శనివారం పరిశీలించారు. వీధి కుక్కల జనన నియంత్రణ, మరల వినియోగంలోకి తీసుకురావడానికి పారిశుద్ధ్యం నిర్వహణ, విద్యుత్, నీటి సరఫరా, సదుపాయాలను పరిశీలించారు. నియంత్రణ జరిపే ఆపరేషన్ థియేటర్, ఆపరేషన్ అనంతరం కుక్కలను భద్రపరచి గదులను, వాష్ రూంలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు సైతం వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, చిన్న పిల్లలను, వయో వృద్ధులను సైతం ఒంటరిగా బయట వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అన్వేష్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామానికి చెందిన మాజీ మండల కోఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహెరా నరేష్ చిన్న కుమారుడు డా.అఖిల్ రాజ్ పటేల్ వివాహానికి హజరు కావాలని శనివారం మాజీ మంత్రి హరీశ్‌రావును హైదరాబాదులోని తన నివాసంలో కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ వివాహం ఈనెల 9న శుక్రవారం అతిథి కన్వెన్షన్ హల్ ఏర్పోర్ట్ రోడ్, ఇండియన్ పెట్రోల్ పంపు ప్రక్కన, శంషాబాద్, హైదరాబాద్‌లో జరగనుంది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మదాసు శ్రీనివాస్, వైస్ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి, లక్కాకుల నరేష్ తదితరులున్నారు.

కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించడం హర్షనీయం

- కాటం శోభ రఘురామ్



నవతెలంగాణ-సిద్దిపేట

42వ వార్డులో విద్యుత్ సమస్యలు ఉన్నాయని తెలుపగానే విద్యుత్ డీఈ మహేష్ వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్(160కేవీ) ను మంజూరు చేసి, ప్రారంభించడం హర్షనీయమని 42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్ అన్నారు. శనివారం కొత్తగా ట్రాన్స్ఫార్మర్‌ను డీఈ మహేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. డీఈ వార్డు మొత్తం పర్యటించి కిందికి వేలాడుతున్న వైర్లను సరిచేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం డీఈ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా విద్యుత్తుకు సంబంధించిన ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుక వస్తే పరిష్కరిస్తా అన్నారు. కౌన్సిలర్ మాట్లాడు తూ వార్డులో ట్రాన్స్ఫార్మర్ (100 కేవీ) చాలా ఏళ్ల పాతది కావడం, ఓవర్ లోడ్‌తో కరెంటు పోతు వస్తుండడంతో చాలా రోజుల నుంచి వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోన్నారని తెలిపారు. ఈ సమస్యను డీఈ దృష్టికి తీసుకెళ్ళగా కొత్త ట్రాన్స్ఫార్మర్(160కేవీ)ను మంజూరు చేయించారని, అడగగానే మంజూరు చేసినందుకు వార్డు ప్రజల పక్షాన విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఏడీ సుధాకర్ రెడ్డి, ఏఈ రమేష్, లైన్ మెయిన్‌లు రాజు, రాజిరెడ్డి, అశోక్, వార్డులోని ప్రముఖులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లో సర్వే

- ఎస్ఎఫ్ఐ బృందం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లో సర్వే నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల గదుల్లో మౌలిక వసతులు కల్పించాలని, నీళ్ల సదుపాయం కల్పించాలని కోరారు. గజ్వేల్ వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి, నాణ్యమైన భోజనం అందించాలని, మేస్ కాస్మెటిక్ ఛార్జీలు అందించి, పుస్తకాలు ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జ్ పెంచాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు కోనేరు ప్రవీణ్, నాయకులు కొంక ప్రణయ్, తాడూరు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో కోలా అభిరాం గార్డెన్‌లో ఆగస్టు 4న గజ్వేల్ మండలం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నమని, ఈ సమావేశంను విజయవంతం చేయాలని మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క రాములు గౌడ్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యకర్తల సమావేశానికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల నుంచి పార్టీ కార్యకర్తలు, బూత్ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అజ్గర్, వెంకట గౌడ్, మున్నాభాయ్, పాల్గొన్నారు.


హరీశ్‌రావును కలిసిన దళిత సంఘం నాయకులు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ఎస్సీ వర్గీకరణకు కృషి చేసినందుకు శనివారం ఎమ్మెల్యే హరీశ్‌రావును సిద్దిపేట బీఆర్ఎస్ దళిత సంఘ నాయకులు హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోడూరి రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాట కల నెరవేరిందని అన్నారు. మాదిగ జాతి అభివృద్ధికి ఏబీసీడీ వర్గీకరణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట దండు శంకర్, రాములు, కనకయ్య, గ్యార శ్రీనివాస్, ముత్యాల కనకయ్య, రామచంద్రం, రాజయ్య తదితరులు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన రుద్రారం పూజకు రూ. 33.5 వేలు చెక్కు, ఉప్పరి ఇస్తారికి రూ.60 వేలు చెక్కులు సీఎం సహాయనిధి నుంచి మంజూరు కావడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, పాతూర్ మాజీ సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలుతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జి.నర్సింలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు నర్సింలు, సి.కనకయ్య, నర్సింలు, బాల్ రాజ్, నర్సింలు, శ్రీను, కర్ణకర్, కనకయ్య రమేష్ గ్రామస్థులు, తదితరులున్నారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సంగుసూరు

జూన్ 28 వరకు కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ కోరారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. 18 నుంచి 59 ఏళ్ల రైతులు మాత్రమే అర్హులన్నారు. అలాగే ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులు ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినిని మార్చాలనుకున్న వారు క్లస్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.ఆగస్టు 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇజ్రాయెల్ చేస్తున్న మారణ హోమాన్ని వెంటనే ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జె.శిరీష



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పాలస్తీనా పై ఇజ్రాయెల్ చేస్తున్న మరణ హోమాన్ని వెంటనే ఆపాలని, అందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఇజ్రాయెల్‌ని కట్టడి చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జె.శిరీషలు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో నిరసన చేశారు. అనంతరం రవికుమార్, శిరీష మాట్లాడుతూ గత అక్టోబర్ నెలలో ఇజ్రాయెల్ జెరూసలేం నగరం మీద హక్కు ఉందంటూ గాజాపై, పాలస్తీనా ప్రాంతంపై బాంబుల వర్షం కురిపించి ఏడాది కావలసిన వాటిని మరువక ముందే మరోసారి ఇజ్రాయెల్ హమాస్ సంస్థ నాయకుడు హనియేనీ హత్య చేయడం తాజా పరిణామాలు చూస్తే మరోమారు పాలస్తీనా పై తమ పట్టు చూపాలని చూస్తుందన్నారు. ఇజ్రాయెల్‌కి అండగా అమెరికా దేశం వంట పాడుతూ ప్రపంచ శాంతికి వివాదం కలిగించే విధంగా పాలస్తీనాలో ఉన్మాదానికి దారితీస్తుందని, ఈ పరిస్థితి అయితే మరో మారు యుద్ధ వాతావరణం తలెత్తే అవకాశం ఉన్నందున ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని వెంటనే ఇరుదేశాల మధ్య శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అమెరికాను ఇజ్రాయిల్‌ను కట్టడి చేసి తన యుద్ధసామాగ్రిని ఎగుమతులు దిగుమతులు చేయకుండా ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రపంచ శాంతిని కోరుకునే వారందరూ కూడా యుద్ధాన్ని నివారించేందుకు ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, నాయకులు కొండం సంజు, వంగ రవీందర్ రెడ్డి, దండు లక్ష్మీ, చెప్యాల సంతోష్, ఎం లక్ష్మీ, అభి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

- రాయపోల్ ఎస్ఐ రఘుపతి



నవతెలంగాణ- రాయపోల్

ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని రాయపోలు ఎస్ఐ రఘుపతి అన్నారు. శుక్రవారం సాయంత్రం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ జేసీబీలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, రేషన్ బియ్యం, మట్టిలను అక్రమంగా రవాణా చేసిన, నిలువ చేసిన చట్టరీత్యా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడతాయన్నారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. వడ్డేపల్లి గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు కేదావత్ సురేందర్, డ్రైవర్ అంకగాళ్ల నర్సింలు, టిప్పర్ నెంబర్ ఏపీ37జేకే245, జేసీబీ నెంబర్ 05ఈజీ9101 గల వాహనాలతో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి, టిప్పర్ ద్వారా అక్రమంగా రవాణా చేస్తూ వ్యాపారం చేస్తున్నారని సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాయపోల్ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. రాయపోల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇసుక అక్రమంగా రవాణా చేసిన, పీడీఎస్ రైస్‌ను అక్రమంగా దాచిపెట్టి రవాణా చేసిన, గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన, ఇతర ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్టు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఏఎస్ఐ కృష్ణంరాజు, టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) గజ్వేల్ మండల నాయకులు వెంకటాచారి



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని గజ్వేల్ మండల సీపీఐ(ఎం) నాయకులు వెంకటాచారి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ వద్ద బురదగా మారిన సర్కిల్ వద్ద ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రింగ్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో 22 కిలోమీటర్ల రింగురోడ్డును నిర్మాణం చేపట్టినప్పటికీ రెండు చోట్ల మిగిలి ఉన్నాయని సంగాపూర్, జాలిగామ సర్కిల్ వద్ద రింగ్ రోడ్డు పనులు మిగిలి ఉన్నాయని వీటికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తిచేస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. గత ప్రభుత్వం కొంత నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఉన్నప్పటికీ గజ్వేల్ పట్టణ అభివృద్ధి రింగ్రోడ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడదని మండిపడ్డారు. నిధులు కేటాయించినప్పటికీ క్షేత్రస్థాయిలో కేసీఆర్, హరీశ్‌రావు పరిశీలించకపోవడం వల్ల ఈ పనుల దుస్థితి బురదగా మారిందన్నారు. అంతేకాకుండా రింగ్రోడ్ పూర్తి అయితే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మధ్యన ట్రాఫిక్ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పూర్తి చేయాలన్నారు. గజ్వేల్ నుంచి వర్గల్ మండలానికి వెళ్లాలన్న రాత్రి వేళల్లో సంగాపూర్ సర్కిల్ వద్ద ప్రయాణికులకు బురదలో వెహికల్స్ వెళ్లడం లేదని పేర్కొన్నారు. అదేవిధంగా రింగురోడ్డు పూర్తి కాకపోవడం వల్ల భారీ వాహనాలు ఇతర వాహనాలు గజ్వేల్ పట్టణం నుంచి వెళుతున్నాయని దీంతో ప్రయాణికుల, ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పట్టించుకోని నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు.

రాజయ్య జీవితం యువతకు ఆదర్శం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సున్నం రాజయ్య జీవితం యువతరానికి ఆదర్శం కావాలని, ఆయన నడిచిన బాటలో ప్రయాణించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసర ప్రశాంత్‌లు అన్నారు. శనివారం రాజయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నం రాజయ్య తన చిన్ననాటి నుంచి ఆదివాసి గూడెంలో పుట్టి అట్టడుగు ప్రజా స్థాయి నుంచి ఎదిగిన నాయకుడని, కడు పేదరికంలో పుట్టి కడవరకు ఎర్రజెండా ముద్దాడినటువంటి మహనీయుడని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీలో సామాన్య కార్యకర్తగా, భద్రాచలం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ సాధారణ కార్యకర్తలాగా వర్గ పోరాటంలో ముందుండే వాళ్ళని, మరోవైపు అసెంబ్లీలో సైతం తన బాణీని వినిపించేవాడని రాష్ట్రం ఏర్పడిన మొట్టమొదటి శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి తెలంగాణ ప్రాంతంలో ఉన్న అసంఘటితరంగా, సంఘటిత కార్మిక వర్గ ప్రయోజనాల కోసం రైతాంగ కుషాయి కూలీల, వ్యవసాయ కూలీల సమస్యలపై గల మెత్తినటువంటి మహనాయకుడు సున్నం రాజయ్య అని, నిరాడంబరంకు నిలువుటద్దమని అన్నారు. ఈ రోజులలో ఒక్కసారి ఎమ్మెల్యే గెలిస్తేనే వందల కోట్లు వెనుకేసుకొని స్వార్థ రాజకీయాలు చేసేటువంటి సమాజంలో నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఎర్రజెండా చేత పట్టుకొని ఒకవైపు వర్గ పోరాటాలు మరోవైపు ప్రజా ప్రతినిధిగా తన గళాన్ని విప్పిన గల నాయకుడని కొనియాడారు. అలాంటి నాయకుడు సమాజంలో లేకపోవడం చాలా బాధాకరమని ఆయన లేకున్నా ఆయన నిలిచిన ఆశయాలను నెరవేర్చడానికి తుద తప్పకుండా పోరాడుతామని వారన్నారు. ఆ మహనీయుడు నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆయనకు నివాళు లర్పించడం అంటే డ్రగ్స్ రహిత సమాజం తీర్చిదిద్దడమే నిజమైన నివాళులర్పించమని వారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జాలిగాపు శిరీష, నాయకులు కొండం సంజు, వంగ రవీందర్ రెడ్డి దండు లక్ష్మీ చెప్యాలా సంతోష్, బత్తుల అభిషేక్ భాను, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసేందుకే రేవంత్ రెడ్డి ప్రయత్నం

- గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

ఉద్యోగాల కల్పన విషయంలో ఏమాత్రం స్పష్టత ఇవ్వకుండా కేవలం నిరుద్యోగులను మోసం చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే జాబ్ క్యాలెండర్ పేరిట డ్రామాలు ప్రారంభించినట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. శనివారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను అనేక విధాలుగా భ్రమల్లో ముంచి, వాడుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తే తేదీల వారిగా ఉద్యోగుల ఖాళీల వివరాలు ఉండాలి కానీఖాళీ పేజీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు మంజూరి పత్రాలు ఇవ్వడం తప్ప ఈ ప్రభుత్వం ఎనమిది నెలల కాలంలో ఏ ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ పూర్తి చేసి కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగులను ఆశల పల్లకి ఎక్కించడానికి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరిగిన కాంగ్రెస్ నేతలు న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తూ అరెస్టులు లాఠీ చార్జీలతో నిరుద్యోగుల హక్కులను కాలరాసే ప్రయత్నం చేశారని అన్నారు. అశోక్ నగర్లో, సిటీ సెంట్రల్ లైబ్రరీ దగ్గర తమను విశ్వసిస్తారో లేదో అని రాహుల్ గాంధీని తీసుకొచ్చి మెట్ల మీద కూర్చోబెట్టి మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్, అదే విషయాన్ని గుర్తు చేస్తే భరించలేక, అదే నిరుద్యోగులపై ఎదరుదాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్ని ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇస్తున్నారో ఆ తేదీని, పరీక్ష వివరాలను నియామక తేదీలను సవివరంగా ప్రకటించాల్సిన జాబ్ క్యాలెండర్‌లో వివరాలు ఏమి లేకుండా ప్రకటించడం నిరుద్యోగ యువతను మభ్యపెట్టడమే అవుతుందని అన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప పనితనంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని అన్నారు. ఏడాది కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసి, తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జీలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని జాబ్ క్యాలెండర్లో ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తున్నారో స్పష్టం చేయాలని మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువత అగ్రహానికి ప్రభుత్వం బలి కాక తప్పదని హెచ్చరించారు.

పాఠశాలలకు పుస్తకాలు, వర్క్ షీట్లు అందజేత

- స్పందన చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

శనివారం మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి, అంగడికిష్టాపూర్, పాములపర్తి, వర్గల్ మండల పరిధిలోని చౌదరిపల్లి, అవుసులోనిపల్లి, బోర్రగూడెం ప్రాథమిక పాఠశాలలో స్పందన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంగ్ల మాధ్యమ పుస్తకాలు, వర్క్ షీట్లులను వివిధ పాఠశాలలకు, ప్రధానోపాధ్యాయులకు స్పందన ప్రతినిధులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మంచి సృజనాత్మకత కలిగి ఉంటారని, ఉపాధ్యాయులు సహృదయంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనలు అందించాలని ఓయూ ప్రొఫెసర్, స్పందన చారిటబుల్ ప్రతినిధి డా.రమేష్ బాబు, సాయిప్రసాద్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో రాణించాలన్నారు. విద్యార్థులు జీవితంలో ప్రయోజకులుగా తయారై తమ పాఠశాలకు గ్రామానికి సేవ చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల బృంద స్పందన ప్రతినిధులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు శ్రీధర్, జ్యోతి, ఉమారాణి, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, పీఆర్టీయూ మర్కుక్ అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, జ్యోతి, భూపతిరెడ్డి, బాలకిషన్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్ రాధకృష్ణ, రాజనరేందర్ రెడ్డి, చిన్ని కృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ చాట్లపల్లి అఖిల, పీటీసీ సభ్యులు కె.బాబు, హరిబాబు, విద్యార్థులు, తదితరులున్నారు.

ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి

- విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి
- సీపీ డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పోలీస్ అధికిరులు సిబ్బంది ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని సీపీ డాక్టర్ బి. అనురాధ అన్నారు. శనివారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆమె సందర్శించి, స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సీడీ ఫైల్స్‌లను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వీపీఓ వ్యవస్థను మరింత బలపరచాలని, పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను బలపరుచుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేసి సమూలంగా నిర్మూలించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. ఆగస్టు 15 తర్వాత మెడికల్ క్యాంపు నిర్వహిస్తారని, అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ మెడికల్ టెస్టు చేయించుకోవాలని తెలిపారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. అనంతరం సిద్దిపేట సెకండ్ ఎడిషన్ ఆఫ్ మారథాన్‌ను పోలీస్ డిపార్ట్మెంట్, రన్నర్స్ అసోసియేషన్‌లు సంయుక్తంగా నిర్వహించి గ్రాండ్ సక్సెస్ అయినందుకు రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కత్తుల బాపురెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజులు సీపీని కలసి ఈవెంట్ సక్సెస్ అయినందుకు ధన్యవాదాలు తెలిపి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐలు కొమురయ్య, చంద్రయ్య, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, ఏఎస్ఐలు శ్రీనివాస్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- గతం మున్సిపల్ ఎన్నికల ముందు వార్డుల విభజన సరిగా జరగలేదు.
- ప్రజల అభిప్రాయం తీసుకోవాలి.
- తెలుగు రాష్ట్రాల లోక్సత్తా సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు



నవ తెలంగాణ- గజ్వేల్

అధికార యంత్రాంగం, ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు తమ పరిధిలో ఉన్న ప్రాంతాలను, వార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడే పూర్తిస్థాయి సమస్యలు అవగాహన కొస్తాయని తెలుగు రాష్ట్రాల లోక్సత్తా సమన్వయకర్త బండారు రామ్ మోహన్‌రావు అన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మొత్తం 20 వార్డులు ఉన్నాయని అనేక సమస్యలతో కొట్టుమిట్టా డుతున్నాయని చెప్పారు. వార్డులో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పైపైన పర్యటించి చేతులు దులుపుకుంటున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించడం లేదని అన్నారు. చాలా వార్డుల్లో మురికి కాలువలు ఉన్నాయని, రోడ్లపై నీరు నిలిచి దోమలు ఈగలు, ఇతర జీవరాసులు వాలుతున్నా యని సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఐనా అధికారుల నుంచి స్పందన కరువైందన్నారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు వార్డుల విభజన సరిగా జరగలేదని దీని ద్వారా ఇప్పుడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నా రు. అనేక వార్డుల పరిస్థితి ఒకే విధంగా ఉందన్నారు. భవిష్యత్తులో జరిపే వార్డు విభజనలు ఒకే గ్రామంలో ఉండాలని కోరారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతి నిధులకు అనేకసార్లు సమాచారమిచ్చిన వార్డులకు రావడంలేదని చెప్పారు. తమ వద్ద సమస్య ఉందని అనేకసార్లు అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందన లేకపోయిందన్నారు. గతంలో వార్డులో విభజన ఆఫీసులో కూర్చొని చేయడం మూలంగా సమస్య తలకు మించిన భారంగా మారుతుంది అన్నారు. వార్డుల విభజన సమయంలో ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని కోరారు.

గీత కార్మికుల హక్కుల సాధనకు కేజీకేఎస్ పోరాటం

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వీ రమణ



నవతెలంగాణ - కొమురవెల్లి

రాష్ట్రంలో గీత కార్మికుల హక్కుల సాధనకు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షులు ఎన్వీ రమణ అన్నారు. శనివారం కొమురవెల్లి మండల కేంద్రంలోని పద్మశ్రీ గార్డెన్స్‌లో గీత కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కల్లు గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, మోటార్ సైకిలు, యేక్స్ గ్రేషియో 10 లక్షలకు పెంచాలని 50 ఏళ్లు నిండిన గౌడ, కల్లు గీత కార్మికులకు, పెన్షన్ ఇవ్వాలని, భూమి లేని గ్రామాలలో భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కోహెడ కొమరయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండకింది అరుణ్ గౌడ్‌ల ఆధ్వర్యంలో కేజీకేఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా దొడ్లవి ష్ణుమూర్తి గౌడ్, అధ్యక్షులుగా తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా శివలింగ రమేష్ గౌడ్, తాళ్లపల్లి వెంకట్, మండల ప్రధాన కార్యదర్శిగా ఘనబో యిన నర్సింలు గౌడ్, మండల కోశాధికా రిగా జనగామ శ్రీకాంత్ గౌడ్, సలహాదా రులుగా శిక నర్సింలు గౌడ్, కార్యదర్శులుగా ఎంబి స్వామిగౌడ్, బుడిగే రమేష్ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్‌లుగా బూరుగు భరత్ గౌడ్, బత్తిని నర్సింలుగౌడ్, ప్రశాంత్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తాళ్లపల్లి కనకయ్య గౌడ్, పెద్ద అంజయ్యగౌడ్, కేజీకేఎస్ మండల యూత్ అధ్యక్షులుగా కోయ్యడ నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు.

విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించకూడదు



నవతెలంగాణ - సిద్దిపేట

భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రరాష్ట్ర అవతారానికి తన ప్రాణాలను సైతం అర్పించిన పొట్టి శ్రీరాములు పేరున ఉన్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు తొలగించకూడదని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పేరు తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెడతామని అసెంబ్లీలో చెప్పడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. సురవరం ప్రతాపరెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా మరేదైనా ప్రాజెక్టుకు పేరును పెట్టాలని కోరారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఏ ఒక్క రాష్ట్రానికో, జాతికో చెందిన వ్యక్తి కాదని, అందరివాడని, భాష ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పడాలని ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పున్హ పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

గద్దర్‌ను స్మరించుకుందాం



నవతెలంగాణ -గజ్వేల్

సమ సమాజ స్థాపన కోసం జీవితాన్ని త్యాగం చేసిన గద్దర్‌ను స్మరించుకుందాం అని గద్దర్ ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు అన్నారు. శనివారం గజ్వేల్ కేంద్రంలో మాల మహానాడు జాతీయ నేత తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దర్ ప్రథమ వర్ధంతి పోస్టర్ను సీనియర్ జర్నలిస్టు బండారు రాజు, పీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ గడ్డం శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. శ్రీరాములు మాట్లాడుతూ ఈనెల 6న రాజధాని నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించే ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రామిక, కార్మిక, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన యుద్ధనౌకను ప్రజలందరూ స్మరించుకునేందుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిప్పల యాదగిరి, రాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టరాజు, ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, తుమ్మ యాదగిరి, జర్నలిస్టులు పోతరాజు కనక స్వామి, మన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వే

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పారుపల్లి హైస్కూల్లో శనివారం సర్వే నిర్వహించినట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యతగా లేవని, మధ్యాహ్న భోజన కార్మికుల ఇబ్బంది పడుతున్నారని, అన్నం ఉండకగానే మెత్తగా అవుతుందని, బియ్యంలో పురుగులు, నూకలు వస్తున్నాయని అన్నారు. అన్నం ఎంత దగ్గర ఉండి వండిన మెత్తగా అవుతున్నదని, పేద విద్యార్థులు అన్నం తినకుండా పడేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు చదువుతున్నారని, చాలా మంది విద్యార్థులు ఉదయం పాఠశాలకు తినకుండానే వస్తున్నారని, కానీ అన్నం సరిగ్గా లేక తినటంలేదని అన్నారు. ప్రభుత్వం మంచి భోజనాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు అభి, నాయకులు రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలి



నవ తెలంగాణ - కొండపాక

ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ డిమాండ్ చేశారు. కొండపాకలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో దానం నాగేందర్ మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు. ప్రజల శ్రేయస్సు కోరాల్సిన ఎమ్మెల్యేలు మాటలు జారడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మట మహిపాల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం



నవతెలంగాణ - సిద్దిపేట

ఆగస్టు 18న జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహిద్దామని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్ పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని పాపన్న గౌడ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసోసియేషన్, సిద్దిపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జయంతికి సిద్దిపేట గౌడ సంఘ సభ్యులతో పాటు జిల్లా, నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల గౌడ కులస్థులతో పాటు బహుజనులందరు పెద్ద ఎత్తున హాజరై జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇంత మంచి స్థలాన్ని ఇచ్చిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు, మున్సిపల్ చైర్మెన్ కడవేర్గు మంజుల రాజనర్సులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పల్లె కనకయ్య గౌడ్, బాలగోని నర్సింలు గౌడ్, బోల్లం శివలింగం గౌడ్, రామంచ మల్లేశం గౌడ్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ - సిద్దిపేట

పట్టణంలో 36, 38వ వార్డులలో పెండింగ్‌లలో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపటాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సుని కోరుకున్నట్లు వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి తీసుకవెళ్లి తొందరలోనే పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తామని మాజీ చైర్మెన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మణదీప్ రెడ్డి పాల్గొన్నారు.


వార్త రిపోర్టర్‌కి పరామర్శ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వార్త విలేఖరి వెంకట్ చారిని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి పరామర్శించారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లోని ఆయన ఇంటికి వచ్చి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా తిరిగి ఇంటికి ప్రయాణంలో ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. ప్రతిరోజు వార్త సేకరణ కోసం విలేకరులు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదం అనుకోకుండా జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజంలో జరిగే అన్యాయ, అక్రమాలను వెలికి తీసే మహోన్నతమైన వృత్తిలో ఉంటూ, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కలం సైనికులు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఎక్కడెక్కడ గాయాలయ్యాయని వెంకట చారి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. ఆయన వెంట అరవింద్ చారి, చందా రమేష్, మర్రి స్వామి, సందీప్, తదితరులు ఉన్నారు.

టీఎమ్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల టీఎమ్ఎఫ్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దూల్మిట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో అధ్యక్షుడు హేమ చందర్, ప్రధాన కార్యదర్శి సమత, కార్యదర్శి మహేష్, గౌరవ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డిలను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మద్దూరు నోడల్ అధికారి ఆర్ కృష్ణయ్య, వరదయ్య, చెప్యాలా ఐలయ్య, సబ్జెక్టు కరస్పాండెంట్ రాకేష్‌రెడ్డి,లింగాచారి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొలిసురి బిడ్డకు ఫిక్స్ బాండ్ అందజేత

- కత్తి కార్తీక గౌడ్



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

ఆడపిల్ల బరువు కాదు, ఆడపిల్ల బహుమానమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ అన్నారు. శనివారం అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రగిరి రేఖ రాజుల దంపతులకు తొలి ఆడబిడ్డ జన్మించింది. ఈ సందర్భంగా పాప పేరు మీద రూ.5 వేల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్‌ను అందజేశారు. టీం కత్తి కార్తీక ఫౌండేషన్ తరఫునా దుబ్బాక నియోజకవర్గంలో దంపతులకు తొలిసురుగా జన్మించిన బిడ్డ పేరుమీద ఫిక్స్ డిపాజిట్ బాండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోతారెడ్డిపేట్ మాజీ ఎంపీటీసీ యాదగౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దేవరాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోత్త దేవి రెడ్డి, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి స్కూల్‌లో ఫ్రెండ్షిప్ డే



నవతెలంగాణ - సిద్దిపేట

బాధలో, సంతోషంలో డబ్బున్న, లేకపోయినా నీకు నేను ఉన్నానంటూ తోడుండే వాడే ఫ్రెండ్. స్నేహమనేది మన లైఫ్ లో మనమే స్వయంగా సంపాదించుకున్న గిఫ్ట్‌గా భావిస్తారు చాలా మంది. వయస్సు, జెండర్ సంబంధం లేని రిలేషన్ ఫ్రెండ్షిప్. పట్టణంలోని శ్రీవాణి స్కూల్ భారత్ నగర్‌లో శనివారం విద్యార్థినీ, విద్యార్థులు ఫ్రెండ్షిప్ బ్యాండ్ ఒకరికొకరు కట్టుకొని, ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ సత్యం మాట్లాడుతూ తల్లిదండ్రులతో చెప్పుకోలేని ఎన్నో విషయాలు మన స్నేహితులతో పంచుకొని ఆనంద పడుతుంటామని, ఇలాంటి ఫ్రెండ్షిప్ డేని మా పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించి, స్నేహభావం అనే బంధాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-బెజ్జంకి

శిశువులకు రోగ నిరోధక శక్తితో పాటు ఎన్నో విలువైన పోషకాలందించే తల్లిపాలు సహజ సమతుల్య ఆహారమని ఏఎన్ఎం కనగండ్ల వినోద గర్భిణీలకు సూచించారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపూర్, కల్లేపల్లి, చీలాపూర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లోని ఉపాధ్యాయులు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అయా గ్రామాల్లోని గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వార అందజేస్తున్న పౌష్టికాహారంపై ఏఎన్ఎంలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రసాన నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు ముక్కీస వెంకట లక్ష్మీ, భూలక్ష్మీ, అనురాధ, కవిత, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంగన్వాడీ టీచర్లు రేఖా, రేణుకలు అన్నారు. శనివారం తుక్కాపూర్ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే లేక గంటలోపు ముర్రుపాలు పట్టించటం ప్రారంభించాలని సూచించారు. బిడ్డ జన్మించిన నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలను క్రమం తప్పకుండా అందించాలన్నారు. తల్లిపాలు అందించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల తర్వాత ఘన పదార్థాలను అందించాలని తెలిపారు. తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరిగి ఎదుగుదలకు సహకరిస్తుందన్నారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా కార్యకర్త స్వరూప, గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది వివరించారు. గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. నంగునూరు 1, 4 అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు ఇందిరా, రాజమల్లవ్వ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తల్లి పాలతోనే పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి, ఐక్యూ మెరుగుపడుతుందని దుబ్బాక ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య అన్నారు. అప్పుడే పుట్టిన చిన్నారులకు 6 నెలల వరకు తల్లిపాలు తప్ప ఇతర ద్రవ ఆహారం ఇవ్వద్దని, 6 నెలలు దాటిన తర్వాత నుంచి రెండేళ్ల వరకు తల్లిపాలతో పాటు ఇతర ఘన ఆహారం తినిపించాలని సూచించారు. " ప్రపంచ తల్లిపాల" వారోత్సవాల్లో భాగంగా శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ 8లో, పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ వార్డులోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వల్ల వీటిలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. 15వ, 19వ, 20వ వార్డుల కౌన్సిలర్లు పల్లె మీనా రామస్వామి గౌడ్, ఎంగారి స్వప్న రాజిరెడ్డి, లొంక రాజవ్వ లచ్చయ్యలను శాలువాలతో సత్కరించారు. అంతకుముందు నూతన సీడీపీఓగా బాధ్యతలు స్వీకరించిన ఎల్లయ్యను ఐసీడీఎస్ దుబ్బాక ప్రాజెక్ట్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్‌లు చంద్రకళ, రాజేశ్వరి, స్వరూప, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, అంగన్వాడీ టీచర్లు జయ, చంద్రకళ, సునంద, రమాదేవి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని రుస్తుం అర్ట్ గ్యాలరీలో శనివారం అమృతమూర్తి "తల్లిపాలుశ్రేష్ఠం" క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం, ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుంలు ప్రారంభించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు శ్రేష్టాతి శ్రేష్టమని, తల్లిపాలల్లో బిడ్డ ఆరోగ్యానికి రక్షణ కవచంగా వుండే నాల్గువందల ఔషధగుణాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మహ్మద్ రహీం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

తల్లిపాలు బిడ్డలకు సంజీవనితో సమానమని ప్రతి తల్లి తమ బిడ్డలకు కనీసం 9 నెలల పాటు పాలివ్వాలని డాక్టర్ సాగరిక పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ప్రశాంత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగరిక పాల్గొని మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యాన్ని బాలింతలకు, గర్భిణీలకు వివరించారు. ప్రసవమైన వెంటనే బిడ్డకు ముర్రుపాలను పట్టిస్తే శిశువుకు నిమోనియా, అతిసార వ్యాధులు రాకుండా కాపాడవచ్చన్నారు. బిడ్డలకు పాలిచ్చే తల్లులకు తల్లి బిడ్డల మధ్య అనుబంధం ఏర్పడటమే కాకుండా తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ రాకుండా ఉండే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకూ కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. తల్లిపాలతో తలిబిడ్డలు ఆరోగ్యంగా, క్షేమంగా ఉంటారని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్ ప్రశాంత గర్భిణీలు బాలింతలకు తల్లి పాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నీల, ఆశా వర్కర్ రేణుక, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి కొత్త కాలనీలో అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎన్ఎం సారమ్మ హాజరై తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని ఇది బిడ్డకు శ్రీరామరక్షలా పనిచేస్తాయని అన్నారు. తల్లిపాలు అమృతంతో సమానమని ఇందులో రోగ నిరోధక శక్తిని పెంచే పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా బిడ్డకు సులభంగా జీర్ణం అవుతాయని, ఎలాంటి ఎనర్జీ ప్రాబ్లమ్స్ లేకుండా ఉంటుందని తెలియజేశారు. పాలివ్వడం వల్ల ప్రసవించిన తల్లి కూడా త్వరగా కోలుకుంటుందని, తల్లి బిడ్డల మధ్య అనుబంధం దృఢమవుతుందని అన్నారు. అంతేకాకుండా తల్లుల్లో డయాబెటిస్, క్యాన్సర్ వంటి ప్రమాదాలు కూడా రాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్పి విజయ, హెల్త్ అసిస్టెంట్ కొమరయ్య, జి.సరోజన ఏఎన్ఎం, ఆశాలు ప్రేమలత, విజయ, సరోజన, తార, తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం' పక్కాగా చేపట్టాలి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' పక్కాగా చేపట్టాలని ఏపీడీ, మర్కుక్ మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ సూచించారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమ నిర్వహణపై మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్‌తో కలసి మండలంలోని అధికారులకు బాలకృష్ణ దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ వారీగా టీంలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారు ప్రభుత్వం సూచించిన మేరకు స్పష్టమైన ప్రణాళికతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5వ తేదీకి ముందుగానే కార్యక్రమ ఉద్దేశ్యాన్ని, వివరాలు తెలియజేసేలా ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు మొదలగు ప్రభుత్వ భవనాల గోడలపై పెయింటింగ్ చేయించా లన్నారు. శనివారం పాఠశాల, కళాశాల విద్యార్థులతో వ్యాసరచన పోటీలను నిర్వహించాలని, గెలుపొందిన వారికి బహుమతులను అందించాలన్నారు. ఎక్కడ కూడా నీరు నిలువ లేకుండా చూడాలని, తడి, పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కి తరలించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నిమ్మ, కరివేపాకు, బొప్పాయి, మున గచెట్లను నాటాలని సూచించారు. ఇంటింటికీ మొక్కలు పంచడంతో పాటు వారితో ఆ మొక్కలను నాటించాలన్నారు. ఆగస్టు 5వ తేదీ నుంచి 9 వరకు నిర్వహించే కార్యక్రమాలలో ప్రతిరోజు శానిటేషన్, ప్లాంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల వంటి వాటిని మనం వాడకుండా మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. అదేవిధంగా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రతిచోట స్వయం సహాయ బృందాలు తయారు చేసిన తినుబండారాలు, ఇతర ఉత్పత్తులతో స్టాళ్లను ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రెయిన్ హార్వెస్టింగ్ చేపట్టాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు గుంతలను సక్రమంగా తీసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాజలింగం, మర్కుక్ వైద్యాధికారి దీపా, ఏవో నాగేందర్ రెడ్డి, డీటి భాగ్యరేఖా, వివిధ శాఖల ఏఈలు తిర్మల్ రెడ్డి, అభిలాష్, ఏపీఎం బ్రహ్మచారి, సీసీలు కవిత, హరిచంద్, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, వివిధ గ్రామాలు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5 నుంచి 9 వరకు నిర్వహించ తలపెట్టిన "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలనూ భాగస్వాముల్ని చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజువారి పరిసరాల పరిశుభ్రతతో పాటు, వార్డుల్లో పచ్చదనం పెంచేందుకు, జ్వర నియంత్రణ చర్యలను చేపట్టాలని సూచించారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మెప్మా అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ సిబ్బందికి 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి సంబంధించిన సలహాలు, సూచనలను మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్‌తో కలిసి చైర్ పర్సన్ వనిత వివరించారు. ఈ కార్యక్రమాన్ని పండగలా నిర్వహించి జయప్రదం చేయాలన్నారు. మెప్మా సీఓ రేణుక, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ బుస్స ప్రవీణ్ కుమార్, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని బాబు నాయక్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛదనం- పచ్చదనం పై పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఐదు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఉద్యోగులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వాములను చేయాలన్నారు. ఐదు రోజులు గ్రామలలో ర్యాలీలు నిర్వహించాలనీ, నీటి నిల్వ ప్రాంతాలు వీధి కుక్కలను ఇంకుడు గుంతలను మొక్కలు నాటు ప్రదేశాలను ఫీవర్ సర్వే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికి తిరిగి సామూహిక ప్రదేశాలలో ఇంకుడు గుంతలు గుర్తించడం, ఉపయోగించుటకు అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వ ప్రదేశాలు, చిన్నపాటి గుంతలు, మురికి కాలువలు, నీటి నిల్వను పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించాలి. వనమహోత్సవం కార్యక్రమము ప్రభుత్వ కార్యాలయాలు, సామూహిక ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం ఇంటింటికి మొక్కలు పంచే కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీవో రాములు, ఏపీఎం వై ప్రసాద్ రావు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

స్వచ్ఛదనం పచ్చదనం విజయ వంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవికిదేవి పిలుపునిచ్చారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ బి.లక్ష్మప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై దృష్టి పెట్టాలని తెలియజేశారు. ఈ నెల 5 నుంచి 9 వరకు గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎం.స్వరూప, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతనం పచ్చదనంపై ఎంపీడీవో జయరాం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పచ్చదనాన్ని పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. అలాగే ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నూతన ఒరవడితో విద్యాబోధన

- -విద్యా పర్యవేక్షణ అధికారి భాస్కర్.



నవతెలంగాణ- రాయపోల్

ప్రభుత్వ పాఠశాలలో నూతన శాస్త్ర సాంకేతిక విధానాలను ఉపయోగించుకుంటూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందించాలని విద్యా పర్యవేక్షణ అధికారి భాస్కర్ అన్నారు. శనివారం రాయపోల్, దౌల్తాబాద్ మండలాలలో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయ సమావేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులకు తగిన విధంగా వృత్యాంతర శిక్షణలో భాగంగా ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగించుకొని ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా విద్య బోధనోపకరణాలను వినియోగించుకోవాలని పేర్కొ న్నారు. ఇలాంటి శిక్షణలతో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపయోగపడేలా ఎన్నో కొత్త కృత్యాలను చర్చించి విద్యార్థి అనువైన విద్యను అందించే విధంగా బోధన ఉండాలని తెలిపారు. బేగంపేటలోని పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రతిరోజు కూడా మీకు మీరే స్వయ అన్వేషణ చేసి పదవ తరగతి ఫలితాలలో ఉత్తమంగా ఉండేలా తీర్చిదిదుకోవాలని, మీలో ఉన్న అభ్యాసన ఫలితాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సుధాకర్, నవీన్ కుమార్, ప్రభాకర్, నరేందర్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో దేశ అత్యున్నత న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామనిగజ్వేల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ మహేష్ చెప్పారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ కోసం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విషయంలో న్యాయస్థానానికి అప్పీలు చేయడంలో విజయవంతం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తను చేసిన పలు విజ్ఞప్తులపై స్పందించి ఇలాంటి విజయవంతమైన తీర్పు అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు వారికి కృతజ్ఞతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్పును గౌరవిస్తూ తన ప్రసంగంలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసే బాధ్యత నాదే అని సీఎం చెప్పడం గొప్ప విషయం అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, శాసనసభ సభ్యులకు ఎస్సీ, ఎస్టీ ఉపకులా లకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ఎమ్మార్పీఎస్ జాతీయాధ్యక్షుడు మందకృష్ణ సారధ్యంలో ఎస్సీ వర్గీకరణకు చేపట్టిన 30 ఏండ్ల పోరాట ఫలితమే దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణకు సానుకూలంగా వెలువరించిన తీర్పని ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తూ శనివారం మండల కేంద్రంలో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం తీర్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయడానికి సిద్దంగా ఉందని శాసనసభలో ప్రకటించడం ఆనందనీయమని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాసనసభలో సుప్రీంకోర్టు తీర్పు మందకృష్ణ మాదిగ పోరాట పలితమని ప్రకటన చేయడంపై ఎమ్మార్పీఎస్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, మానకొండూర్ నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, బెజ్జంకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జనాగం శంకర్, మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకటి రాములు, మాతంగి అనిల్, మచ్చ రాజేశం, రెడ్డిగాని రాజు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ లింగంపల్లి శ్రీకాంత్, కొంకటి జగన్ పాల్గొన్నారు. సుప్రీంకోర్టును తీర్పును స్వాగతిస్తూ, ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని శాసనసభలో ప్రస్తావించి మాదిగ పక్షాన తన గొంతును సగర్వంగా వినిపించిన మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బెజ్జంకి క్రాసింగ్ నుంచి అల్లునూర్ వరకు ఎమ్మార్పీఎస్ పక్షాన వాహన ర్యాలీతో ఘన స్వాగత కార్యక్రమం తలపెట్టామని నియోజకవర్గంలోని దళిత ఉపకులాల ప్రజలు పెద్దఎత్తున హజరవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయమని ఎస్సీ 57 ఉపకులాల ఉద్యోగుల సంఘం రాష్ట్రకార్యదర్శి పిన్నింటి రత్నం శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఏబీసీడీ వర్గీకరణకోసం మూడు దశాబ్దాలుగా దండోరా ఉద్యమం అసమాన అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందని, సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగ ఉపకులాలు హర్షాతిరేకాలు వెలుబుచ్చుతున్నాయని రత్నం తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో రిజర్వేషన్ ఫలాలు సమానంగా అందక విద్య, ఉద్యోగాలకు, రాజకీయ రంగాలకు దూరమై ఒకతరం వెనుకబడిన కులాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ వెనుకబడిన ఉపకులాలకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలని ఎస్సీ కులగణన త్వరగా చేపట్టి అందరికి సమాన న్యాయం చేయాలని జనాభా దామాషా ప్రకారం శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని ప్రభుత్వాన్ని కోరుతూ భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం చరిత్రత్మకమైన తీర్పు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

జాబ్ క్యాలెండర్‌పై నిరసనగా తూతూ చీచీ ఉద్యమం



నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేటలోని జిల్లా గ్రంథాలయం వద్ద నిరుద్యోగులతో కలిసి జిల్లా బీఆర్ఎస్వీ, నిరుద్యోగ అభ్యర్థుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ లెస్ జాబ్ క్యాలెండర్‌కు నిరసనగా తూతూ చీచీ ఉద్యమం పేరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెరుగు మహేశ్, జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరిలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ విధానం లోప భూయిష్టంగా ఉందని, అందులో జాబులు లేవు కేవలం తేదీల పత్రంగానే ఉందని అన్నారు. అలాంటప్పుడు జాబ్ క్యాలెండర్ ఎలా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తూ, అది జాబ్ క్యాలెండర్ కాదు, జాబ్ లెస్ డూబ్ క్యాలెండర్ అని అన్నారు. అధికారంలోకి వచ్చిన 7 నెలల తర్వాత నిరుద్యోగ ఉద్యమానికి తలవంచి, వారిని సముదాయించే కోణంలో ఇప్పుడు జాబ్ క్యాలెండర్ అంటూ కొత్త నాటకానికి తెర లేపారని అన్నారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే, దురదృష్టంగా ప్రభుత్వం కోల్పోవడంతో అనంతరం వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పత్రాలు ఇచ్చి ఉద్యోగాలే మేమిచ్చాం అని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం క్లియర్ చేసిన 11,022 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ఇప్పుడు కొనసాగుతుందని వివరించారు. మోసపూరిత కాంగ్రెస్ కుట్రలను ఎదిరించేందుకు విద్యార్థి, యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య బిక్షపతి నాయక్, గరిపల్లి మహిపాల్ గౌడ్, ఇరుగంటి రమేష్, వైకుంఠం, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. శనివారం తుక్కాపూర్ గ్రామం తుర్క కాశ వాడాలో ఎస్డీఎఫ్ నిధుల ద్వారా ముంజురైన నూతన బోరు బావి తవ్వక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దుబ్బాక నియోజకవర్గంలో ప్రజలు తాగునీటి సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి సమస్య తలెత్తకుండా బోరుబావులు తవ్విస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజక వర్గ కోర్డినేట ర్ చెరుకు విజయ్ రెడ్డి, మాజీ ఎంపీపీ గందా రిలత నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట స్వామి గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, ఉల్లెంగల సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి.స్వామి, గోపాల్, లింగాల స్వామి, మోదిన్, అమీర్, సాహు హుస్సేన్, బాబా, లచ్చగౌడ్ బర్రెంకల అశోక్, గోరేమియా, అలి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని తిరిగి నారాయణఖేడ్‌కు వచ్చిన సందర్భంగా.. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయన్ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంగళ్‌పేట్‌కు చెందిన సిహెచ్ పండరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును భూపాల్‌రెడ్డి అందజేశారు. తదనంతరం ఆయన్ను మాజీ మున్సిపల్ చైర్మెన్ రూబిన నజీబ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షట్కార్, మాజీ కోఆప్షన్స్ సభ్యులు నవాబ్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, ఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్ తదితరులున్నారు.

డ్రయినేజీ, రోడ్డు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

డ్రయినేజీ, రోడ్డు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ డీఈ ఇంతియాజ్‌కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపాల్టీ 35, 14 వార్డు ప్రశాంత్‌నగర్‌లో మురుగు కాలువలు శిథిలావస్థకు చేరడంతో.. నీరు మొత్తం రోడ్ల పైకే వస్తున్నదన్నారు. ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో ఈ మురుగు నీటివల్ల దోమలు ప్రబలి రోగాలు వచ్చే అవకాశ ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 34 వార్డు ఇందిరాకాలనీ కమాన్ నుంచి డ్రైవర్స్ కాలనీ వెళ్లే ప్రధాన దారిలో విధి దీపాలు లేక రాత్రి వేళల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నదనాన్రు. వెంటనే అధికారులు స్పందించి.. మురుగు కాలువ నిర్మించాలని కోరారు. ప్రశాంత్‌నగర్ ఇందిరకాలని రోడ్డు మీద ఏర్పడ్డ గుంతలను సీసీతో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి కార్యవర్గ సభ్యులు సాయి కుమార్, స్థానికులు శ్రీనివాస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవ తెలంగాణ-కొమురవెల్లి

ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని మర్రి ముచ్చాలలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రి ముచ్చాల గ్రామానికి చెందిన వెంకట నరసయ్య (68) శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి గ్రామ బస్టాండ్ దగ్గర ఉన్న హోటల్ కి వెళ్తుండగా జనగామ సిద్దిపేట రాజీవ్ రహదారిపై అతి వేగంగా వెళ్తున్న కారు నరసయ్య వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో నరసయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని కుటుంబ సభ్యులు కొమురవెల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు గౌడ్ తెలిపారు . మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.

'పచ్చదనం పరిశుభ్రత' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

రేపటి నుంచి జరిగే 'పచ్చదనం పరిశుభ్రత' కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శులు విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ మహేందర్ రెడ్డి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన పంచాయతీ సెక్రటరీల సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నదన్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం ప్రతీ గ్రామంలో సమయానుకూలంగా నిర్వహించాలన్నారు. లేనియెడల అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, పంచాయతీ కారదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 9 వరకు 'స్వచ్ఛ పచ్చదనం'

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలో గ్రామాల వారీగా రేపటి నుంచి ఈనెల 9 వరకు 'స్వచ్ఛ పచ్చదనం' కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో శశి ప్రభ తెలిపారు. గ్రామాల్లో ప్రధాన రహదారులతోపాటు కాలనీలో రోడ్లు మురికి కాలువలు, ప్రభుత్వ పాఠశాలల ఆవరణముల్లో స్వచ్ఛ పచ్చదనం చేపట్టి పరిసరాలను పరిశుభ్రము చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో స్వచ్ఛ పచ్చదనం నిర్వహణలో ఆయా గ్రామానికి చెందిన కార్యదర్శితో పాటు ప్రత్యేక అధికారులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించినా.. విధి నిర్వహణకు హాజరు కాకపోయినా కలెక్టర్ ఆదేశాలతో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. గ్రామ కార్యదర్శులతో పాటు ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాల వారికి తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు పట్ల సంబురాలు



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో శనివారం సంబురాలు నిర్వహించారు. కాంగ్రెస్ ఎస్సీ నాయ కులు చంద్రశేఖర్‌ను శాలువా, పులమాలతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి, బాణసంచా కాల్చి.. సంబురాలు జరిపారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.కార్యక్రమంలో రాం చెందర్, జ్ఞానరాత్నం, జైరాజ్, పద్మారావు, ముర్షల్, ప్రాకాశం, రాజు, జాన్సన్, మధు,సత్యానంద్,సుభాష్,లోక్షయ్య,శాంతకుమార్,మహేష్‌తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మిర్జాపూర్ (బి) ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ అచ్యుమెంట్ సర్వే పై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రమాణాలు పెంపు కోసం.. నవంబర్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఫలితాల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయిస్తాయన్నారు. కాగా కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు ఆర్పీలు వెంకట్ రెడ్డి, అనంతరావు శిక్షణ తరగతులు చెబుతున్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో హెచ్ఎం ఉపాధ్యాయులు రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రిన్సిపల్ కృష్ణ కుమార్‌కు యువజనుల సన్మానం



నవతెలంగాణ-జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియామకమైన కృష్ణ కుమార్‌ను పటాన్చెరువు టీఎస్ జాక్ నియోజకవర్గ అధ్యక్షులు సాయమోల్ల విజయ్‌గౌడ్, పెరుగు ప్రవీణ్ కుమా ర్‌లు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులను అత్యుత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దాలంటూ ఆకాంక్షించారు. జిన్నారం ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అందరూ సమిష్టిగా సహకరించాలని ప్రిన్సిపల్ కృష్ణకుమార్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సత్యనారాయణ, భాస్కర్ బృందం పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని మార్వాడిగల్లిలో ఖేడ్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలు శ్రేష్టమైనవన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపడం వల్ల.. బిడ్డ పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగేశ్వరి, అనురాధ, స్వరూప, జ్యోతి, అనిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని నిర్మూలించాలి



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి కాలుష్య పరిస్థితి, ఇటీవల పశువులు మృత్యువాత పడడం తదితర సమస్యల నేపథ్యంలో కాజిపల్లి గ్రామస్తుల జేఏసీ ఆధ్వర్యంలో పీసీబీ అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగానే గడపోతారం చెరువు నుంచి ధర్మి చెరువు, ఖాజీపల్లి చెరువులకు ప్రవహిస్తున్న వివిధ రూట్‌లను పరిశీ లించినట్టు కాజిపల్లి వాసులు తెలిపారు చెప్పారు. తద్వారా ఉత్పన్న మయ్యే కాలుష్య పరిస్థితిని అధికారులకు వివరించినట్టు తెలిపారు. ఈ క్రమంలోనే గ్రామస్తులంతా ఓ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని.. కాజిపల్లి కాలుష్య ప్రాం తాన్ని ఆదుకోవాలని కోరారు. మృత్యువాత గురైన పశువుల యాజమానులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాజిపల్లి జేఏసీ చైర్మె న్ న్యాయవాది దండే రమాకాంత్ బృందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాటిపల్లి పాఠశాలకు కుర్చీల బహుకరణ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని తాటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ సుజాత టై బెల్టులు.. అలాగే గ్రామానికి చెందిన ఏడాకులపల్లి సురేష్ కుర్చీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, దాత ఏడాకులపల్లి సురేష్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్





ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయబద్ధమైన వాటికి రెగ్యులేషన్ పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్కమార్క మల్లు శనివారం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాదు నుంచి రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్కమార్క మల్లు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ గూర్చి చాలా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి త్వరితగతిన అప్లికేషన్ పెట్టుకున్న న్యాయబద్ధమైన వాటికి రెగ్యులేషన్ పట్టాలను అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిందని ఉదాశీనత వైఖరితో తీసుకోవద్దని ప్రస్తుతం తమ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలాగే ప్రభుత్వ భూముల, చెరువులను ప్రభుత్వ వ్యవస్థలకు గాను రెగ్యులర్ పట్టా చేయడం కు అధిక ప్రాధాన్యతగా తీసుకుంది. దీనికిగాను అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రక్రియలు చాలా ఏకాగ్రతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్ఆర్ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వివరాలు సమర్పించాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని , ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి స్థాయిలో పరిష్కరించె అధికారులు పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కార్యాలయ సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

సీసీ ఎల్ ఏ కమిషనర్‌లి నవీన్ మిట్టల్

నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్





పెండింగ్ దరఖాసులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు. అనంతరం ఆయా మండలాల తహశీల్దార్లకు జిల్లా సమకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచనల మేరకు 15 రోజులుగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తిలు అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

బీసీ కుల గణనకు నిరాహార దీక్షలు

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వల్లపు నర్సింలు.

నవతెలంగాణ- గజ్వేల్ రూరల్



బీసీ డిక్లరేషన్ లో శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు తక్షణమే కుల గణన చేసి వారు ప్రకటించినట్లు 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో పెంచాలని బీసీ సంక్షేమ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులు వల్లపు నర్సింలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పని తీరుపై శనివారం నిరాహార దీక్షలు, నిరసనలు వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగనన అంశాన్ని హేళన చేసే విధంగా కులాలు లేని వారే కుల గణన అంశాన్ని కోరుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యాఖ్యలను నిరసిస్తూ నేడు జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టమన్నారు. తక్షణమే కులగణన షెడ్యూలు ప్రకటించాలని ఇచ్చిన హామీ (42 శాతం) బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర పార్టీ తమ వైఖరి తెలియజేయాలన్నారు. పెంచిన రిజర్వేషన్లు 42 శాతం అన్ని రంగాలలో అమూలకై షెడ్యూలు 9 లో పెట్టి పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ బీసీ విద్యార్థి గోదా అరుణ్ యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బలమైన శ్రీనివాస్ యాదవ్,గజ్వేల్ బీసీ ఉపాధ్యక్షులు వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎస్సీ కార్పొరేషన్ ఈడి, మండల స్పెషల్ ఆపిసర్ శ్రీరామ్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట



ప్రతి గ్రామంలో స్వాచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడి, మండల స్పెషల్ ఆపిసర్ శ్రీరామ్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖ ల గ్రామ, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ఆశా, అంగ న్వాడీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆపిసర్, గ్రామంలో కలియ తిరి గి గ్రామ ప్రజలతో కలిసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. ప్రతి ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా చేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామ ప్రజలు వారి పరిసరాలను గమనించకుండా స్వంత పనులలో నిమగ్నమయి ఉంటారని వారికి అవగాహన కల్పించి పరిశుభ్రంగా చేయాలన్నారు. 5వ తేదీన అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రజలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఐదు రోజుల కార్యక్రమంలో ఆయా గ్రామాలకు వారికి అనుకూలంగా ఉన్న రోజున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఐదు రోజులలో గ్రామ,మండల స్థాయి అధి కారులు ప్రతిష్టాత్మకంగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారని వారు ఎప్పుడైనా వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ యాదవ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ కిరణ్, పీఆర్ ఏఈ రామ కృష్ణా రెడ్డి, ఏవో మోహన్, వైద్య అధికారి రాధకిషన్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త లు, పిల్డ్ అస్టెంట్లు, వెలుగు సిఎలు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం గంభీర్పూర్ గ్రామానికి చెందిన పసుపునూరి లక్ష్మి (65) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ శనివారం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధైర్యపడొద్దనీ బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతా మైసయ్య, గంభీర్‌పూర్ రైతు సమన్వయకర్త అధ్యక్షులు నేరటి నరసింహులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, చేపూరి స్వామి గౌడ్, జానీ, యాద రమేష్, పోతరాజు చిరంజీవి తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి



విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రమైన మునిపల్లిలో శనివారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడా రు. మండలంలో అనేకమంది ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవ వల్ల అనేక పాఠశాలలు ముందంజలో ఉన్నాయన్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రీరాం, లక్ష్మణ్ చంద్రమౌళి, యాదగిరి, ప్రవీణ్ కుమార్ వంటి అనేక మంది ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధచూపి దాతలు మరియు సొంత నిధులను వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రశంసించారు. భౌతిక వసతులు కల్పించడమే కాకుండా విద్యా ప్రమాణాల పెరుగుదలలో వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి భాస్కర్, ఆయా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుకారం, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కత్తి కార్తీక పరామర్శ

నవతెలంగాణ -దుబ్బాక



అనారోగ్య సమస్యలతో ఇటీవలే మరణించిన బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, కార్తీక తోబుట్టు వ్యవస్థాపకురాలు కత్తి కార్తీక గౌడ్ శనివారం పరామర్శించారు. అందులో భాగంగా దుబ్బాక పురపాలిక పరిధిలోని 1 వ వార్డులో బల్ల మాణిక్యం, 4 వ వార్డులో జంగం విజయ కుటుంబ సభ్యులను కార్తీక గౌడ్ పరామర్శించి ఆర్థిక సహకారాన్ని అందించారు. ఆమె వెంట 4వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త దేవిరెడ్డి, యాదగిరి, దుబ్బల స్వామిదాస్, కమ్మర్ పల్లి సతీష్, కృష్ణ, శశికుమార్, సత్తయ్య, మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్, చంద్రశేఖర్, ఎల్లారం, ఎమ్మ యాదగిరి, రవికుమార్, కృష్ణ, పలువురున్నారు.

ముత్తంగి గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూఎస్‌పై చర్యలు తీసుకోవాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి

నవ తెలంగాణ - పటాన్ చెరు 112



ముత్తంగి గ్రామ పంచాయతీలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఎం పి డబ్లూ ఎస్ పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పటాన్ చెరు ఎంపిడిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ముత్తంగి గ్రామ పంచాయతీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామ పంచాయతీ అని అన్నారు.అపార్ట్మెంట్లు,హోటల్స్,ఇతర కాలనీ లతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు సమాధానం చెప్పే వారు కరువయ్యారని అన్నారు.హెచ్ ఎం డి ఎ పర్మిషన్ తెచ్చుకొని ఇండ్లు నిర్మించుకుంటున్న వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి వద్ద పెద్ద మొత్తంలో డిమాండ్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు.వీరి చర్యల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు.విజేత కాలనీ,గాయత్రి నగర్, డీఎస్ కాలనీ 2, పార్థ ఎస్టేట్ కాలనీలు లో నిర్మాణాల లో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారని,గత 2,3 నెలలుగా పరిశీలన చేసిన తర్వాతనే తప్పని పరిస్థితుల్లో అధికారుల దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఆషాడ మాసం.. గోరింటాకు సంబరం



నవతెలంగాణ- రాయపోల్

ఆషాడ మాసం రాగానే మహిళలు, చిన్నారులు గోరింటాకు సంబరాలతో ఉత్సాహంగా నిర్వహిస్తారని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అన్నారు. శనివారం రాయపోల్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ప్రాచీనసంస్కృతి సాంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని దానిలో భాగంగానే ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేతులకు గోరింటాకు పెట్టుకొని సందడి చేశారు. విద్యార్థులకు గోరింటాకు యొక్క ప్రాధాన్యత గురించి వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, వంశీకృష్ణ, స్రవంతి, మంజుల, శృతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్‌గా ప్రతాప్ సింగ్

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్ + మెదక్ జిల్లా హార్టికల్చర్ ఉద్యానవన శాఖ అధికారిగా ప్రతాప్ సింగ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన ప్రతాప్‌సింగ్‌ను మెదక్ జిల్లాకు బదిలీ చేయగా ఇప్పటి వరకు మెదక్‌లో విధులు నిర్వహించిన హార్టికల్చర్ ఆఫీసర్ నర్సయ్యను కార్పొరేట్ ఆఫీసుకు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు బదిలీపై రావడం ఎంతో ఆనందంగా ఉందని తన విధులన సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో ఉద్యానవన సాగును మరింత ప్రోత్సహిస్తానని తెలిపారు. రైతులు ఉద్యానసాగుకు సంబంధించి ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని ప్రతాప్ సింగ్ తెలిపారు.